ఒక్కపలుకుచాలు పరిమళాలుచిలుకు
త్రివేణి
TRIVENI
తేపి వక్కపొడి
కోట్లాదిప్రజలు
మక్కువతో కోరుకొనేది
త్రివేణి నటరాజన్ మాన్యుఫాక్చరింగ్ కో.
మచిలీపట్నం. 521 001 ఆంధ్రప్రదేశ్

ANDHRA PATRIKA
Regd.No. H/HD. 231
తెదయం

స్వాతంత్ర్య సమరానికి ఆక్షరాయుధాలు అందించిన ఆగ్రశ్రేణి దినపత్రిక

ఆంధ్రపత్రిక

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD & VIJAYAWADA

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

మీనా గ్లూకోజ్ బిస్కెట్లు
Meena Glucose Biscuits
MB
MFRS: SRI MEENA BISCUIT MFG. CO. BHIMAVARAM

సంపుటం: 76 సంచిక: 296 | హైదరాబాదు ఆదివారం 28-1-90 | పుటలు: 8 + ఆదివారం ఆహ్లాదవేదిక వెల: 1-75 పైసలు (విమానంద్వారా సర్వాధికి పది పైసలు అదనం)

వృత్తిపన్ను: 'దేశం' చర్యతారుమారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27:

రాష్ట్రంలోని మునిసిపాల్టీల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి ఆర్థిక వనరులను సమీకరించి వన్నులను మునిసిపాల్టీలు వసూలు చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని దానిలో భాగంగా వృత్తిపన్నును మునిసిపాల్టీలే వసూలుచేసుకునే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మునిసిపల్ పరిపాలన, గృహనిర్మాణశాఖమంత్రి శ్రీ కోనేరు రంగారావు తెలిపారు.

శనివారంనాడునవిజాలయంలో ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వృత్తిపన్నును కూడా మునిసిపాల్టీలు వసూలు చేసుకుంటాయని అంటున్నాయని ఈ విషయాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు.

మునిసిపాల్టీలకు ప్రభుత్వంనుంచి రావలసిన బకాయిలను చెల్లించే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని మంత్రి తెలిపారు.

మునిసిపాల్టీలకు రాష్ట్రప్రభుత్వం 10 నుంచి 14కోట్ల రూపాయలు చెల్లించవలసి ఉన్నదని అయితే మునిసిపల్ చైర్మన్లు 100 కోట్ల రూపాయల మేరకు బకాయిలు రావాలని అంటున్నారని ఆయన అన్నారు.

ఈ బకాయిల విషయంలో ప్రభుత్వం వివరాలను పరిశీలించి వాయిదాలలో మునిసిపాల్టీలకు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వచ్చేనెల ప్రాంతీయసమావేశాలు

మునిసిపాల్టీలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆర్థిక పరిస్థితులు ప్రభుత్వం ఎంతమేరకు నిధులను బకాయిలను ఇవ్వాలనే విషయంలో ఫిబ్రవరినెలలో మునిసిపల్ చైర్మన్లు కమిషనర్లతో ప్రాంతీయసమావేశాలను ఏర్పాటుచేస్తున్నదని మంత్రి తెలిపారు.

కోస్తా జిల్లాలకు సంబంధించి ఈ సమావేశాలను విజయవాడలోను, రాయలసీమజిల్లాలకు తిరుపతిలోను, తెలంగాణా జిల్లాలకు హైదరాబాద్‌లోను నిర్వహిస్తామని ఆయన తెలిపారు.

మునిసిపాల్టీలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించి, పరిపాలనా వ్యవహారాలను మెరుగుపరచాలన్నదే ప్రభుత్వం ఉద్దేశ్యమని ఆయన చెప్పారు.

పంచాయతీలకు కేంద్రప్రభుత్వం ఇస్తున్న జవహర్‌రోజ్‌గార్ పథకం మాదిరిగా నగరపాలికబిల్లు ప్రకారం మునిసిపాల్టీలకు నిధులు ఇవ్వవలసి ఉన్నదని నగరపాలిక నిధులు రాష్ట్రాలలో కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మునిసిపాల్టీలకు విడుదల కాలేదని గతంలో రెండు వాయిదాలు మాత్రమే వచ్చాయని మంత్రి వివరించారు.

అనధికారిక గృహాలనిర్మాణం నిలుపదలచేయాలి

నగరాలలో అనధికారికంగా గృహాలను నిర్మించకుండా నిలువదల చేయవలసిందిగా మునిసిపల్ అధికారులకు ఆదేశాలు జారీచేశామని ఈ ఆదేశాలను ఉల్లఘించే అధికారులపై చర్య తీసుకుంటామని మంత్రి తెలిపారు.

కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే సచివాలయంలో మంత్రులకు ఎన్.టి.డి. ఫోను సౌకర్యం పునరుద్ధరించడం జరిగిందని గత తెలుగుదేశం ప్రభుత్వం ఈ సౌకర్యాన్ని తీసివేసిందని ఆయన తెలిపారు.

ఆర్థికంగా పొదుపువర్యల భాగంగా గత ప్రభుత్వం సచివాలయంలో ఎన్.టి.డి. ఫోన్ సౌకర్యం తొలగించడం వల్ల మంత్రులు జిల్లా కలెక్టర్లు, జిల్లాలలో వివిధ అధికారులను సంప్రదించాలంటే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వచ్చేదని ఆయన తెలిపారు.

ప్రతి ఫైలును ముఖ్యమంత్రి పరిశీలనకు పంపాలని గత ప్రభుత్వం అనుసరించిన పద్ధతులవల్ల గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంత్రులకు సంబంధించిన ఫైళ్ళు అప్పటి ముఖ్యమంత్రి పరిశీలనకు వెళ్ళేవని, వందలాదిఫైళ్లు ఇప్పుడు మంత్రులకు తిరిగి వస్తున్నాయని, వాటిని పరిశీలించడానికి సమయం ఎక్కువ వెచ్చించవలసి వస్తున్నదని మంత్రి తెలిపారు.

ప్రభుత్వ విధానాలకు సంబంధించి అవసరమున్నప్పుడు మంత్రులు ముఖ్యమంత్రితో చర్చించవచ్చునుగాని ప్రతిఫైలును ముఖ్యమంత్రి పరిశీలనకు పంపాలని గత తెలుగుదేశం ప్రభుత్వం విధానం మాత్రం సబబుగా లేదని ఆయన అన్నారు.

"భరత్"గామారిన "భారతి"

పూణే, జనవరి 27:

పూణేలోని ప్రభుత్వ సమూన్ ఆసుపత్రిలోని శస్త్ర వైద్యులు 18 ఏళ్ల 'భారతి' అనే యువతిని "భరత్"అనే యువకునిగా మార్చేశారు.

తాను పురుషునిగా మారిపోవాలనే బలమైన వాంఛ భారతిలో 10 వ ఏట నుండే వుంది. అప్పటి నుండే తనలోవస్తున్న మార్పులను భారతి గమనిస్తున్నా బయటకు వ్యక్తం చేయలేకపోయింది. అయితే ఆమెకు17 ఏళ్లు వచ్చినా "వ్యక్తురాలు" కాకపోవడంతో తల్లి ఆందోళన చెందింది. అప్పుడు తల్లిదండ్రులు భారతిని దూలేలోని డాక్టర్ మిత్రీ దగ్గరకు తీసుకు వెళ్లారు. ఆయన వారిని 1988 జూన్‌లో సమూన్ ఆసుపత్రికి పంపారు.

సమూన్ ఆసుపత్రిలో ఆనరరీ ప్రొఫెసర్, యూరాలజిస్టు డాక్టర్ సురేష్ పటన్‌కర్, డైరెక్టర్ రిషికుమార్ శ్రీవాస్తవ 1988 జూన్ నుండి 1990 జనవరి మధ్యకాలంలో అయిదు శస్త్ర చికిత్సలు చేసి 'భారతి'ని 'భరత్'గా మార్చారు.

తల్లి గర్భవతిగా వున్న కాలంలో తీసుకున్న హార్మోన్లవల్లకానీ, రేడియేషన్ ప్రభావం వల్లకానీ యిలాటి కేసులు సంభవిస్తూ వుంటాయని, ఇవి చాలా అరుదని డాక్టర్ పటన్‌కర్ అన్నారు. "అయితే యిలాటి కేసులకు భారతదేశంలో తగలలేదు"అని ఆయన అన్నారు. సమూన్ ఆసుపత్రిలో యిలాటి శస్త్ర చికిత్స చేయడం యిదే మొదటిసారని కూడా ఆయన చెప్పారు.

అయితే 'భరత్'కు సంతానం కలుగుతుందా, లేదా అనే విషయాన్ని అప్పుడే చెప్పలేమని వైద్యులు అన్నారు. "భరత్"లో అంగస్తంభన, వీర్య స్ఖలనం సాధారణ పురుషుల స్థాయిలోనే వున్నాయని, మూడు నాలుగేళ్లపాటు హార్మోన్లు వాడి ఫలితం చూడవలసివుంటుందని వారు వివరించారు.

'భారతి'ని పరీక్షించిన సమయంలో ఆమె శరీరంలోనల, వెలుపలకూడా స్త్రీ, పురుష అంగాలు వున్నట్లు గుర్తించారు. కొన్ని శస్త్ర చికిత్సలు చేసి ఆమె శరీరంలో 'దాగి'వున్న వృషణాలను బయటకు రప్పించారు. సర్జరీ ద్వారా "సంతృప్తికరమైన పరిమాణంలో పురుషాంగా"న్ని రూపొందించారు.

'భారతి'మధ్యప్రదేశ్‌లోని శిర్‌పూర్‌గ్రామంలో 1971 మార్చి 23న జన్మించింది. ఆమె అందరు ఆడపిల్లలవలెనే పెరిగినా పురుషులు చేసేపనులవల్ల మక్కువ ఎక్కువగా వుండేది. ఆ పనులను ఆమె మనాయనంగా చేసేది.

శస్త్ర చికిత్సల అనంతరం 'భరత్'గా మారిపోయిన 'భారతి'ని విలేకరులు కలిసినప్పుడు తాను 10 వ ఏట మండి ఏదో మార్పువస్తున్నట్లు గమనించినా బయటకు చెప్పలేకపోయానని చెప్పాడు (చెప్పింది!). ఆ వయసులో తనకు ఆడపిల్లలవల్ల ఆకర్షణ అధికంగా వుండేదని, వారితో పూవాలోకాల్లో విహరించే వాడినని 'భరత్'చెప్పాడు.

ప్రస్తుతం గతంలో తాను పూర్తి చేయలేకపోయిన సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ పరీక్షను పూర్తి చేయాలని భరత్ పట్టుదలగా వుండగా "భరత్ బాలుడే"అని డాక్టర్లు యిచ్చిన సర్టిఫికేట్‌తో అతడిని స్కూలులో చేర్చాలని తండ్రి శ్రీ జగన్నాథ్‌హాదరి ప్రతిపాదిస్తున్నారు.

ఎలాటిప్రమాదమైనా ఎదుర్కొంటాం

న్యూఢిల్లీ, జనవరి 27:

దేశసమగ్రతకు, సమైక్యతకు ప్రమాదంకలిగించే ఎటువంటి బెదిరింపునైనా నత్యరమే సమర్థవంతంగా ఎదుర్కొంటామని ప్రధాని శ్రీ విశ్వనాథ్‌ప్రతాప్‌సింగ్ శనివారం చెప్పారు. నేషనల్ కేడెట్ ఐక్యమైన క్రమశిక్షణ, సమైక్యతలను ప్రస్తుతిస్తూ, అది సంస్థకు మాత్రమే అనుగుణమైనది కాదని, దేశానికి కూడా అవసరమైనదని అన్నారు.

అణచివేతకు గురైన ప్రజలు గర్వంతో తలెత్తుకు తిరిగే భారతనిర్మాణానికి ఇది [illegible] ఎన్.సి.సి. కేడెట్ల ప్రైమినిస్టర్స్ ర్యాలీలో కేడెట్లనుద్దేశించి ప్రసంగిస్తూ భవిష్యత్తులకు బంగారమైన భారతాన్ని అందించవలసిన బాధ్యతతో మనపై ఉందని చెప్పారు. స్వాతంత్ర్య సమరంలో అనేకమంది చేసిన త్యాగాలను ఈ సందర్భంగా ఆయన జ్ఞప్తికి తెచ్చారు.

దేశం పటిష్ఠంగా ఉండటానికి "కలిసి వుండటం, కలిసి జీవించడం, కలిసి పని చేయడం" వంటి విలువలను పెంపొందించుకోవాలని శ్రీ వి.పి.సింగ్ కేడెట్లుకు ఉద్బోధించారు. సెక్యులరిజం, దేశభక్తి అవసరాన్ని ప్రస్తావిస్తూ "ఇవి రెండూ ఒక దానిని మరొకటి పటిష్ఠం చేస్తాయి. ఇవి రెండు కలిసి దేశాన్ని, సమాజాన్ని బలపరుస్తాయి"అని ఆయన అన్నారు. బలహీన వర్గాల స్థితిగతులవల్ల ఆందోళన వ్యక్తం చేస్తూవారు గౌరవనీయంగా బ్రతికేటట్లు చేయాలని ఆయన అన్నారు. అటువంటి గౌరవం వారికి లభించాలంటే సమానత్వం, న్యాయం ప్రాతిపదికగా వుండే సమాజాన్ని రూపొందించుకోవాలని ప్రధాని అన్నారు. క్రమశిక్షణ కలపౌరులుగా రూపొందనున్న యన్.సి.సి. కేడెట్లు ఇలాటి సమాజ నిర్మాణానికి చేయుత ఇవ్వాలని ఆయనకోరారు. అంతకుముందు శ్రీ వి.పి.సింగ్ గారినన్ గ్రౌండ్స్‌లో గౌరవ వందనాన్ని స్వీకరించారు.

1951లో జింఖానా, క్రీడాసమ్మేళనంగా ప్రారంభమైన యీ ర్యాలీ కార్యక్రమం ఎప్పుడూ ప్రధాని అధ్యక్షత వహించడం వల్ల 1954లో ప్రైమినిస్టర్స్ ర్యాలీగా పేరుమారింది. పదాతి, నౌకా, వాయు విభాగాలకు చెందిన ప్రదర్శనలతో నవీన "కృత్రిమయుద్ధ" ప్రదర్శనను కూడా ప్రధాని గంటసేపు తిలకించారు.. వివిధ ఎన్.సి.సి. డైరెక్టరేట్‌లకు చెందిన 2వేల మంది కేడెట్లు ధనుర్విద్య, టేక్‌పోస్ట్ పోల్ ముల్టాంబ్, కలారి వయాటు, టెన్ట్ పెగింగ్, బయోనెట్ ఫైట్, ఖడ్గనృత్యం, తదితర సాహసకృత్యాలను ప్రదర్శించారు. తొమ్మిది మంది మహిళా ఎన్.సి.సి. కేడెట్లు హెలికాప్టర్ ప్రదర్శన యీ సంవత్సరపు నూతనాంశం.

ఈ నెల 14నుండి 29 వరకు ఈ కేంప్‌లో అతిథులుగా వుంటున్న విదేశీకేడెట్లుకూడా ఈ ప్రదర్శనలనుతిలకించారు.

తరువాత ప్రధాని కేడెట్లకు వ్యక్తిగతంగాను, డైరెక్టరేట్లకు విడిగాను షీల్డులు, బహుమతులు ప్రదానం చేశారు. ప్రధానమంత్రి ఇంటర్ డైరెక్టరేట్ భాంపి యన్‌షిప్ బ్యానర్‌ను ఈ సారి మహారాష్ట్ర ఎన్.సి.సి. డైరెక్టరేట్ గెలుచుకుంది. రన్నర్స్‌గా తమిళానాడు, పాండిచ్చేరి డైరెక్టరేట్ వచ్చింది.

'గాలి'మాటలతోవిసిగించకండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27:

శ్రీ గాలిముద్దుకృష్ణమనాయుడు తదితర తెలుగుదేశం మాజీ మంత్రులు గాలిమాటలతో ప్రజలను విసిగించడం మానుకోవాలని పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కోటవున్నయ్య, సంయుక్తకార్యదర్శి శ్రీ పి.సుధాకరరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ కోదండరెడ్డి అన్నారు. శ్రీ ఎన్టీరామారావు అంటే శ్రీ చెన్నారెడ్డికి ఈర్ష్య అంటూ తెలుగుదేశం మాజీ మంత్రులు చేసిన ప్రకటనను ఖండిస్తూ, ప్రజలు గాలి తిప్పివేసినప్పటికీ ఇలా మాట్లాడడం తగదని శనివారంనాడు విలేకరులతో వారు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డికి ఎవరిపట్ల ఈర్ష్య లేదని, తెదేపార్టీవారు చేసిన అవకతవకలవల్ల రాష్ట్రానికి జరిగిన నష్టంవల్ల అసంతృప్తిగా వున్నారని వారు అన్నారు. బుద్ధవిగ్రహంవల్ల శ్రీ రామారావుకు కీర్తిప్రతిష్టలు వస్తాయని ముఖ్యమంత్రి ఆయనను విమర్శిస్తున్నారని చెప్పడం అవివేకమని, ఈ విధంగా మాట్లాడేవారు కుర్రకుంకలని విమర్శించారు.

బుద్ధునివట్లుగాని, ఆయన బోధనలవట్లుగాని శ్రీ చెన్నారెడ్డికి వ్యతిరేకతలేదని చెప్పారు. ఏదైనా ఒకపనిచేసేటప్పుడు ఎంత ఖర్చుఅవుతుందని అంచనాలు లేకుండా చౌకబారు పేరుప్రతిష్ఠలకు ఆశపడి చౌకబారువిధానాలమీద నమ్మకంపెట్టుకొని తిప్పలుపడ్డానే పార్టీ ప్రజలకుతుందని భావించి తెలుగుదేశం వారు ఈ విగ్రహస్థాపనను తలపెట్టారని వార విమర్శించారు.

బుద్ధవిగ్రహంకోసం హాలండ్ నుంచి తెప్పించిన క్రేన్‌ను పంపకపోతే చెల్లించవలసిన డబ్బు పెరిగిపోతుందని మాత్రమే ముఖ్యమంత్రి అన్నారని చెప్పారు. కృష్ణా పత్రిక ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి ఏ పత్రికను నిందించలేదని, ఆ విధంగా ప్రచారంచేస్తూ తెలుగుదేశం నాయకులు ఆ పత్రికను వెనుకవేసుకొని జర్నలిస్టుల కడుపుకొడుతున్నారని వారు విమర్శించారు.

బాబ్జీ కేసులో మాజీమంత్రి సాక్ష్యం

అప్పుడు 'అన్న' పక్కనేవున్నా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27:

మల్లెల బాబ్జీ ఆత్మహత్యమీద రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ శ్రీరాములు విచారణ సంఘం ముందు శనివారం మాజీ కార్మిక శాఖ మంత్రి శ్రీ ఎం. రామచంద్రరావు సాక్ష్యం ఇచ్చారు.

ఆదివారం నగరంలో ప్రారంభమైన ఈ కమీషన్ ముందు నిన్న విజయవాడ మాజీ ఎన్.పి. శ్రీమతి అరణ బహుగుణ తన సాక్ష్యం చెప్పారు.

ఈ రోజు మాజీమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావుకూడా కమీషన్ ముందు హాజరుకావలసి ఉండగా, ఆయన తమ సమాధానాన్ని ఒక ఉత్తరంద్వారా కమీషన్‌కు పంపించారు. ఐతే దాన్ని సాక్ష్యంగా తీసుకోమని, ఆయన వ్యక్తిగతంగా రావలసిందిగా మళ్ళీ ఉత్తరం వ్రాస్తున్నామని జస్టిస్ శ్రీ రాములు చెప్పారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం పూర్తయిన సందర్భంగా 1984 జనవరి 9వ తేదిన నగరంలో లాల్‌బహదూర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉత్సవంలో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావుమీద మల్లెల బాబ్జీచేసిన హత్యా ప్రయత్నాన్ని మాజీమంత్రి శ్రీ రామచంద్రరావు కమీషన్ ముందు వివరించారు.

తాను శ్రీ రామారావు పక్కన ఉన్నానని, తమ వి.ఐ.పి. గ్యాలరీ వెనుకనుంచి బ్యారకేడ్లు దాటుకుని, తమ మకుడా దాటుకుంటు బాబ్జీ పెద్దగా అరుస్తూ కేగంగా వచ్చి శ్రీ రామారావును కత్తితో పొడిచాడని, అయితే శ్రీ రామారావు తమ ఎడమచేతితో వెనుకకు నెట్టివేయడంవల్ల బాబ్జీ వెనుకకు పడిపోయాడని, ఆతరువాత బాబ్జీని పోలీసులు పట్టుకున్నారని తన ప్రత్యక్ష సాక్ష్యాన్ని జస్టిస్ శ్రీ రాములుకు వివరించారు.

ఆ తర్వాత తాను రాజకీయాలకు పార్టీకి దూరంగా వున్నాను కాబట్టి తనకు అంతకంటే ఎక్కువ తెలీదని, కమీషన్ అడిగిన పలుప్రశ్నలకు పలు సమాధానాలు ఇచ్చారు. అయితే, సాక్షి విచారణను రేపటికి వాయిదా వేశారు.

మనుగడకోసం మద్దతుకాదు

తన రాజకీయ మనుగడకోసం మల్లెల బాబ్జీకేసు విషయంలో ఇదివరకు సెషన్స్ కోర్టులోను, ప్రస్తుతం విచారణ కమీషన్ ముందు శ్రీ ఎన్.టి. రామారావు వాదనకు మద్దతు తెలపడంలేదని, అలాంటి ఆరోపణలు కేవలం మానసిక రుగ్మతతో వస్తున్న ఆరోగానాలు మాత్రమేనని కేంద్రమంత్రి ప్రసారాల శాఖ మంత్రి శ్రీ పి. ఉపేంద్ర శనివారం నాడు జస్టిస్ శ్రీ రాములు విచారణ కమీషన్ ముందు సాక్ష్యం ఇచ్చారు.

మల్లెల బాబ్జీ ఆత్మహత్యకు దారితీసిన

(మిగతా 8వ పేజీలో)

ఇవి ఓర్వలేని విమర్శలే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27:

కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీకి ఇటీవల రాష్ట్ర పర్యటనలో లభించిన అపూర్వ ఆదరణచూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీవారు ఆయనపై విమర్శలు చేస్తున్నారని పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ మల్లు అనంతరాములు విమర్శించారు.

రాష్ట్ర పర్యటనలో శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పిన విషయాలన్నీ వాస్తవాల పునాదితో కూడుకుని ఉన్నవని, ఇప్పుడైనా తెలుగుదేశంవారు ఎల్లా మాట్లాడాలో తెలుసుకోవాలని శనివారంనాడు విలేకరులతో మాట్లాడుతూ ఆయన అన్నారు.

తెలుగుదేశంవారు రాజకీయ వాతావరణాన్ని కలుషితంచేసే ప్రకటనలు జారీ చేస్తున్నారని అది మంచిదికాదని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీవారికి పేదింపు ధోరణిలో నమ్మకంలేదని ఆయన అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ అధికారంకోల్పోయినప్పుడు జనతాపార్టీవారు అన్ని రకాలుగా ఆమెను పేదించారని అయినా కాంగ్రెస్‌వారు ఓర్పు వహించారని ఆయన చెప్పారు. శ్రీ ఎన్.టి. రామారావు అధికారంలోకి రాగానే పొద్దున, సాయంత్రం కాంగ్రెస్‌వారిని తిట్టారని, తెలుగుదేశంవారు ఇప్పుడైనా నైతిక విలువలు నేర్చుకోవాలని ఆయన సంహో ఇచ్చారు.

రాయచోటి ఉప ఎన్నిక విషయంలో తెలుగుదేశంవారు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల ప్రకటన వెలువడిన వెంటనే వారు ఇటువంటి ప్రకటనలు చేయడం చూస్తుంటే వారెంత భయపడుతున్నారో తెలుస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. కాంగ్రెస్‌పార్టీ అక్కడ ఎన్నిక స్వేచ్ఛగా, శాంతియుతంగా జరగాలని కోరుకుంటున్నదని చెప్పారు. రాయచోటి ఎన్నికకు పి.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామచంద్రరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ పి. సుధాకరరెడ్డి కోఆర్డినేటర్లుగాను, శ్రీ పులి వెంకటరెడ్డి పరిశీలకుడిగాను వ్యవహరిస్తారని ఆయన ప్రకటించారు.

ఆర్టీసీ ఛార్జీలపెంపు ప్రజావ్యతిరేకం

హైదరాబాద్, జనవరి 27:

రాష్ట్రంలో ఆర్టీసీ ఛార్జీలు కిలోమీటరుకు ఒకటిన్నర పైసవంతున పెరుగుతాయనే ప్రకటనవల్ల సి.పి.ఐ. రాష్ట్ర కమిటీ ఆందోళన ప్రకటించింది.

ఈ విషయాన్ని రవాణామంత్రి శ్రీ సుధాకరరావు అసెంబ్లీ సమావేశాల్లో తెలియజేసి వుండవలసిందని, అలా చేయకపోవడంవల్ల సామాన్య ప్రజలపై భారం పడే యీ ప్రతిపాదనపై తమ అభిప్రాయాలు తెలిపే అవకాశం ప్రజాప్రతినిధులకు లేకుండా పోయిందని సి.పి.ఐ. విమర్శించింది.

ఆర్టీసీ బస్సు ఛార్జీలు పెంచాలనే తమ ఆలోచనకు ప్రణాళికా సంఘాన్ని అడ్డుపెట్టుకోవడం విచారకరమని కూడా సి.పి.ఐ. ఒక ప్రకటనలో దుయ్యబట్టింది.

ఆర్టీసీ బస్సు ఛార్జీల పెంపుదల ప్రతిపాదనను తమ పార్టీ ఖండిస్తోందని ఒక వేళ యీ ప్రజావ్యతిరేక చర్యను అమలుచేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లయితే అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేసి యీ ప్రతిపాదనను చర్చించాలని సి.పి.ఐ. డిమాండ్ చేసింది.

'ఫ్రంట్'ఆధ్వర్యంలోజిల్లాసదస్సులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 27:

దేశంలో మహిళలు, యువకులు,రైతుల అభివృద్ధికి చేపట్టవలసిన కార్యక్రమాలను చర్చించేందుకు కేంద్రంలోని నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం ఈనెల 29, 30, 31 వ తేదీలలో ఢిల్లీలో సదస్సులను నిర్వహిస్తున్నదని ఈ సదస్సులను ప్రధాని శ్రీ వి.పి. సింగ్ ప్రారంభిస్తారని కేంద్ర సమాచార ప్రసారశాఖల మంత్రి శ్రీ పి. ఉపేంద్ర తెలిపారు.

శనివారంనాడు లేక్‌వ్యూ అతిథిగృహంలో ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నేషనల్ ఫ్రంటు ప్రభుత్వంలోని భాగస్వామ్య పార్టీలకు చెందిన యువజన, మహిళ, రైతు విభాగాలు ఈ సదస్సులో పాల్గొంటున్నారని ఈ విభాగాలు వ్యక్తం చేసే అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను చేపడుతుందని చెప్పారు.

ఈ నెల 29 న మహిళలకు, 30 వ తేదీన రైతులకు, 31వ తేదీన యువజనులకు సదస్సులను నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు.

అనంతపురంలో దూరదర్శన్ హైపవర్ ట్రాన్సిమిషన్‌ను వచ్చేనెల ప్రారంభిస్తామని అదేవిధంగా వరంగల్, నిజామాబాద్‌లలో రేడియో స్టేషన్లనుకూడా వచ్చేనెల ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

వార్తాపత్రికల పరిశ్రమకు సంబంధించి త్వరలో కొన్ని నిర్ణయాలు ప్రకటిస్తామని న్యూస్ ప్రింటు విదానాన్ని కూడా ప్రకటించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

త్వరలో న్యూస్‌ప్రింటు సలహాసంఘం సమావేశం ఏర్పాటుచేసి సమస్యలను చర్చిస్తామని ఇప్పటికే న్యూస్‌పేపర్ల పరిశ్రమ డిమాండ్లను చాలావరకు కేంద్ర ప్రభుత్వం ఆమోదించిందని ఆయన తెలిపారు.

న్యూస్ ప్రింటును విదేశాలనుంచి దిగుమతి చేసుకోవడం, కస్టమ్స్‌డ్యూటీ, చిన్నా, మధ్యతరగతి వార్తాపత్రికలకు రాయితీలు తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

చలనచిత్ర పరిశ్రమలో మార్పులు తీసుకురావడానికి ఫిబ్రవరి 5,6, తేదీలలో బొంబాయిలో చలనచిత్రపరిశ్రమకు చెందిన వారితో సమావేశానికి ఏర్పాటు చేసామని చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, విదేశాలనుంచి ఫిల్మ్‌ల దిగుమతి, ఫీచర్ ఫిల్మ్‌లు-జాతీయ చలనచిత్రాభివృద్ధి సంస్థ కార్యకలాపాలు, చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తామని మంత్రి శ్రీ ఉపేంద్ర తెలిపారు.

సెన్సార్‌బోర్డు పునర్‌వ్యవస్థీకరణ

చలనచిత్ర సెన్సార్‌బోర్డును పునర్‌వ్యవస్థీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సెన్సారుబోర్డు మార్గదర్శకసూత్రాలను మార్పులు చేస్తామని, చలనచిత్ర పరిశ్రమకు చెందిన వివిధ బోర్డులను పునర్‌వ్యవస్థీకరిస్తామని ఆయన తెల్పారు.

మద్రాసు దూరదర్శన్ కేంద్రం ద్వారా తెలుగు, మళయాళం, తమిళచిత్రాలను ఎక్కువగా ప్రసారం చేస్తామని ఆయన తెలిపారు.

8వ పంచవర్షప్రణాళికలో వివిధ రాష్ట్ర రాజధానులలో మరో 16 టెలివిజన్ రెండవ ఛానల్స్‌ను ప్రవేశ పెడతామని దీనికి 600 నుంచి 700 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని మంత్రి తెల్పారు.

దూరదర్శన్ రాజీవ్‌సొంత ఆస్తికాదు

మాజీప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ తన పార్టీ కార్యక్రమాలను దూరదర్శన్‌లో ప్రసారం చేయడానికి టి.వి. శ్రీ రాజీవ్‌గాంధీ సొంత ఆస్తికాదని శ్రీ ఉపేంద్ర అన్నారు.

లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఇవ్వవలసిన ప్రాధాన్యత శ్రీ రాజీవ్‌గాంధీకి దూరదర్శన్ ఇస్తున్నదని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో శ్రీ రాజీవ్ ప్రారంభిస్తున్న కార్యక్రమాలను కూడా టి.వి. ప్రసారం చేస్తున్నదని ఆయన అన్నారు.

కాశ్మీర్ గవర్నర్‌గా శ్రీ జగ్‌మోహన్ నియామకం విషయంలో ఆరాష్ట్ర ముఖ్యమంత్రిని సంప్రదించకుండా సర్కారియా కమిషన్ నివేదికకు తిలోదకాలు ఇచ్చారని కాంగ్రెస(ఐ) పార్టీ నాయకులుచేసిన విమర్శలను ఆయన ప్రస్తావిస్తూ సర్కారియా కమిషన్ సిఫార్సులను గత కేంద్రంలోని కాంగ్రెస(ఐ) ప్రభుత్వం అమలు జరిపిందా అని ప్రశ్నించారు.

కాశ్మీర్ గవర్నర్ శ్రీ జగ్‌మోహన్ వ్యక్తిగతంగా వ్యవహరించడంలేదని ప్రభుత్వ విధానాలకు అనుగుణంగానే వ్యవహరిస్తున్నారని, ప్రస్తుతం కాశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితిని ఆయన చక్కదిద్దుతారని శ్రీ ఉపేంద్ర అన్నారు.

శ్రీ ఫరూక్ అబ్దుల్లా రాజినామా గురించి ఆయన ప్రస్తావిస్తూ ఈ రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించడానికి శ్రీ ఫరూక్ సహకరించాలని అన్నారు.

మీరు నమ్మే ఫారెక్స్
ఇప్పుడు రుచిలో సర్వోత్తమం!

నాలుగు నెలలు నిండిన తర్వాత, మీ పాపాయికి క్రొత్త రుచికరమైన ఫారెక్స్‌ను పరిచయం చేయండి.
ఒక చిన్న చెంచాడు ఫారెక్స్‌ను 3-4 చిన్న చెంచాల వెచ్చటి నీటితో కలిపి ఇవ్వడం ప్రారంభించండి.
ఫారెక్స్ మరింత రుచికరమైనది.
మునుపటికంటే మరింత ఎక్కువ పుష్టికరమైనది.

• ఎక్కువ రుచికరం
• ఎక్కువ పుష్టికరం

ఫారెక్స్®-వెరుగుదల కోసం రుచికరమైన విధానం.
GX/65/203 TEL

సినీస్టంట్ మాస్టర్ దుర్మరణం

మద్రాసు, జనవరి 27:

దక్షిణాది సినీరంగములో స్టంట్ మాస్టర్‌గా పాల్గొనే వి.ఆర్. సద్గునమ్ ఒక గుర్రం మీద నుండి క్రింద పడడంతో తీవ్రంగా దెబ్బలు తగిలి మరణించాడు. తెలుగులో ప్రముఖనటుడు చిరంజీవి నటిస్తున్న ఒక చిత్రం షూటింగ్ లో పాల్గొంటున్నపుడు ఈ దుర్ఘటన జరిగింది. జనవరి 20న వండలూర్ వద్ద ఈ షూటింగ్‌లో గుర్రం మీదనుండి క్రింద పడడంతో తీవ్రంగా గాయపడిన సద్గునం మంగళవారం మరణించారు. ఆయనకు భార్య 5గురు కుమార్తెలు,ఒక కుమార్తె ఉన్నారు.

సమాచారశాఖనుంచి పాడిపరిశ్రమకు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27:

రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ డైరెక్టర్ శ్రీ ఎన్.పి.ప్రసాద్‌ను బదిలీ చేసి, రాష్ట్ర పాడిపరిశ్రమాభివృద్ధిసంస్థ ఉపాధ్యక్షులు మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది.

రుణాలమాఫీ చేయాలి

జోగిపేట, జనవరి 27: (నవవార్త)

ఫ్యాక్టరీలకు, పరిశ్రమలకు కేంద్రప్రభుత్వం కొన్నికోట్ల రూపాయల సబ్సిడీ ఇస్తున్నట్లు, ప్రస్తుతం పరిశీలనలో ఉన్న చిన్న సన్నకారు రైతులకు 10 వేల రూపాయల రుణాలు మాఫీ చేయాలని పులుకల్ మండల కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ జి. పాపాగౌడ్ ఒక ప్రకటనలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని కోరారు. పెద్దరైతులకు, పెద్ద వ్యాపారస్తులకు కూడ వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మండలంలో అతివృష్టి, అనావృష్టి సంభవించి రైతాంగం జీవనోపాధి గడపడమే గగనంగా ఉన్న ఈతరుణంలో బ్యుణాలు చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నారని శ్రీ పాపాగౌడ్ పేర్కొన్నారు.

"సేవ్ కాశ్మీర్ డే"సందర్భంగా రాజ్‌భవన్‌వరకూ సాగిన బి.జె.పి పూరేగింపు దృశ్యం.

పంజాబ్ గ్రామాల్లోపూర్తి బంద్

చండీఘర్, జనవరి 27:

అఖిల భారత సిక్కు విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి హరిమందర్ సింగ్ సంధూ హత్యకు నిరసనగా శనివారంనాడు నిర్వహించిన పంజాబ్ బంద్ రాష్ట్రంలోని గ్రామీణప్రాంతాలలో పూర్తిగాను, పట్టణ ప్రాంతాలలో పాక్షికంగాను జరిగింది.

పట్టణాలనుంచి చుట్టుపక్కల ప్రాంతాల మధ్య రాకపోకలను రద్దు చేసినా పట్టణాలలోని ప్రధాన రహదారులలో బస్సులు నడిచాయని అధికారులు తెలిపారు. అన్ని కళాశాలలను ఇతర విద్యాసంస్థలను మూసివేయగా బ్యాంకులు ఇతర వాణిజ్య సంస్థలు కొన్ని యథావిధిగా పని చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం ఐదురోజుల పనివిధానాన్ని పాటిస్తుండటంతో ప్రభుత్వకార్యాలయాలన్నీ కూడా పనిచేయలేదు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరిగినట్టు వార్తలు అందలేదు.

అమృత్‌సర్‌లో కూడా కొన్ని మెడికల్ షాప్‌లు, కూరగాయల దుకాణాలు తప్ప ఏ ఇతర సంస్థలు పనిచేయలేదు. అమృత్‌సర్ నుంచి జలంధర్‌కు బస్సులుకూడాతక్కువ సంఖ్యలో నడిచాయని, రైళ్లరాక పోకలు సాధారణంగా జరిగాయని అధికారులు చెప్పారు. అమృత్‌సర్ జిల్లాలోని ఇతర ప్రాంతాలలో కూడా బంద్ పూర్తిగా జరిగినట్టు వార్తలందాయి.

లూధియానాయాలో అన్ని కళాశాలలను మూసివేసి కొన్ని దుకాణాలను తెరవక పోయినా, నగర శివార్లలో కొన్ని దుకాణాలు పని చేసినట్టు వార్తలందాయి.

కొలంబియా విమానపతనంపై దర్యాప్తు

కోల్‌నెక్(న్యూయార్క్), జనవరి 27:

ప్రమాదానికి గురైన కొలంబియా జెట్ విమానం ఇంధనంలేక కూలిపోయిందన్న అంశంపై దర్యాప్తు జరుపుతున్నారు. ఈ విమాన ప్రమాదంలో 80 మంది మరణించిన విషయం పాఠకులకు తెలుసు.

ఈ విమానం గురువారం రాత్రి కూలిపోయిన తరువాత కూడా మంటలు చెలరేగకపోవడంతో ఇంధనంలేకే ప్రమాదం సంభవించిందని అనుమానిస్తున్నారు.

ప్రయాణీకునిపాట్లలో కండోమ్‌ల కొకైన్

ఈ విమాన ప్రమాదంలో గాయపడిన ఒక వ్యక్తికి ఆపరేషన్ చేసిన వైద్యులకు అతని కడుపులో కండోమ్‌లు దర్శనమిచ్చేసరికి కంగారుపడ్డారు. ఇంకా పరీక్షలు జరపవలసి ఈ కండోమ్‌లలో కొకైన్ ఉన్నట్లు భావిస్తున్నారు. 30 సంవత్సరాల ఈ రోగి పరిస్థితి ఆందోళనకరంగానే వుంది.

మార్చి 10 నుండి జాతీయస్థాయి తెలుగుసభలు

బెంగుళూరు, జనవరి 27:

ఆంధ్రప్రదేశ్ ఆవలనివసిస్తున్న తెలుగుప్రజలకు సంబంధించిన అనేక అంశాలగురించి చర్చించడానికి అఖిలభారతస్థాయిలో తెలుగుసభలను మార్చి 10 నుండి ఇక్కడ నిర్వహిస్తారు. సామాజిక, ఆర్థిక, భాషా విషయాలలో తెలుగుప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సదస్సు ప్రత్యేకంగా పరిశీలిస్తుందనితెలుగు. విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ సి.నారాయణరెడ్డి చెప్పారు.

తెలుగుప్రజలకు తమ మాతృభాష నేర్చుకోడానికి అవకాశం సరిహద్దు రాష్ట్రాల్లో లభించడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కన్నడ, తెలుగులకు ఉమ్మడిలిపి ఏర్పరిచే అంశంపై సదస్సు చర్చిస్తుందని ఆయన తెలిపారు.

భారత్ కుమరో మూడురజతాలు

ఆక్‌లాండ్, జనవరి 27:

ఇక్కడ జరుగుతున్న 14వ కామన్‌వెల్త్ క్రీడల పోటీలలో భారత్ దేశానికి వెయిట్ లిఫ్టర్ కరాందార్ మండల్ మరో మూడు రజత పతకాలను సాధించి పెట్టారు.

బాక్సింగ్, లాన్ బౌల్స్‌లో మన దేశం ముందడుగులో ఉండగా సోమాదత్తా కేవలం ఒక్క పాయింట్ తేడాతో షూటింగ్‌లో కాంస్యపతకాన్ని కోల్పోయింది. మనోజ్ పింగ్లీ బాక్సింగ్ బాంటమ్ వెయిట్ విభాగంలో క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు.

ఆంధ్రప్రదేశ్ భవన్‌లో త్యాగరాజారాధన

న్యూఢిల్లీ, జనవరి 27:

ప్రముఖ వాగ్గేయకారుడు త్యాగరాజ సంస్మరణార్థం ఇక్కడి ఆంధ్రప్రదేశ్ భవన్‌లో ఫిబ్రవరి 2 నుండి మూడు రోజులపాటు త్యాగరాజ సంగీతోత్సవం జరుగుతాయి.

ఢిల్లీ గురుగుహ బృందంచే 'త్యాగరాజ దివ్యనామకీర్తనల'తో ఉత్సవం ప్రారంభమవుతుంది. కర్నాటక విద్వాంసులు రాధా వెంకటాచలం గానకార్యక్రమం ఉంటుంది. రెండవ రోజున హిందుస్థానీ వయోలిన్ విద్వాంసుడు పి.ఎన్. ఘోటిక, హైదరాబాద్ కర్నాటక వయోలిన్ విద్వాంసులు పేరి శ్రీరామమూర్తి వయోలిన్ జుగల్ బందీ ఉంటుంది. అఖిల కృష్ణన్ బృందంచే త్యాగరాజ పంచరత్న సంకీర్తనకూడా ఉంటుంది. ఆఖరి రోజున తిరుపతికి చెందిన పట్టాభి భాగవతార్‌చే 'త్యాగరాజు' హరికథ ఉంటుంది.

సరోజ్ ముఖర్జీ ఆరోగ్యంయథాతథం

కలకత్తా, జనవరి 27:

పశ్చిమబెంగాల్ అధికార పక్షమైన వామపక్ష ఫ్రంట్ అధ్యక్షుడు, సి.పి.ఎం. పాలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీ సరోజ్ ముఖర్జీ ఆరోగ్య పరిస్థితిలో ఎలాటి మార్పులేదు. ఆయనకు యింకా కృత్రిమశ్వాసను కల్పిస్తున్నారు. తీవ్రమైన ఉబ్బసం, హృదయకోశవ్యాధితో ఆయనను నవంబర్ 17న ఆసుపత్రిలో చేర్చారు.

56మందిమృతి

జకార్తా, జనవరి 27:

భారీ వర్షాల కారణంగా సెమరాంగ్ నగరంలో ఒక డ్యామ్ కూలిపోవడంతో 56 మంది మరణించారు. సెంట్రల్ జావా నగరమైన సెమరాంగ్‌లో ప్రజలు చేల సంఖ్యలో రక్షణకోసం మిట్ట ప్రాంతాలకు పరుగెట్టారని స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి.

అజ్మీర్ ఉర్స్‌కు ప్రత్యేక రైలు

హైదరాబాదు, జనవరి 27:

అజ్మీరులో జరిగే ఉర్స్‌కు వెళ్లగోరే యాత్రికుల సౌకర్యార్థం కాచిగూడ-అజ్మీర్‌లమధ్య ప్రత్యేక రైలు నడపాలని ద.మ. రైల్వే నిశ్చయించింది.

ఈనెల 30 ఉదయం 10-45ని.లకు కాచిగూడా నుంచి బయలుదేరే ఈ రైలు అజ్మీర్ ఫిబ్రవరి 1 ప్రాతఃకాలం 5-30ని.లకు చేరుకుంటుంది. అదేరైలు తిరిగి ఫిబ్రవరి 4 రాత్రి 11-45ని.లకు బయలుదేరి కాచిగూడా 6వ తేది సాయంత్రం 5-20ని.లకు చేరుకుంటుంది. స్లీపర్ సౌకర్యం వుంటుంది.

సికింద్రాబాదు, బొలారం, మీర్జాపల్లి, కామారెడ్డి, నిజామాబాదు, ధర్మాబాద్, ముద్‌ఖేడ్, నాందేడ్‌లలో ఆగుతుంది.

ప్రయాణానికి ఎక్స్‌ప్రెస్ చార్జీలు వసూలు చేస్తారు.

బెనజీర్‌కు ఆడపిల్ల

కరాచి, జనవరి 27:

పాకిస్తాన్ ప్రధాని శ్రీమతి బెనజీర్‌భుట్టో ఆమె రెండో సంతానంగా గురువారం ఆడశిశువుకు జన్మనిచ్చారు. పాకిస్తాన్ పీపుల్స్‌పార్టీ నాయకురాలు శ్రీమతి బెనజీర్ తల్లి శ్రీమతి నస్రత్ భుట్టో ఈ విషయాన్ని పత్రికా సమావేశంలో వెల్లడిచేశారు.

తల్లీ, బిడ్డా ఆరోగ్యంగా ఉన్నారని ఆమె తెలిపారు. 1988 నవంబర్ ఎన్నికలకు 6 నెలలోజుల ముందు శ్రీమతి బెనజీర్‌కు కొడుకు పుట్టడం విదితమే.

బలహీనులకు 2 లక్షల గృహాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27:

రాష్ట్రంలో వచ్చే ఆర్థికసంవత్సరంలో బలహీనవర్గాలవారికి రెండు లక్షల గృహాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని మున్సిపల్ గృహనిర్మాణశాఖ మంత్రి శ్రీ కోనేరురంగారావు తెలిపారు.

శనివారంనాడు సచివాలయంలో ఆయన పత్రికా విలేఖరులతోమాట్లాడుతూ బలహీనవర్గాల గృహనిర్మాణం కొనసాగించే విషయంలో విధించిన ఆంక్షలను తొలగించామని మంత్రి తెలిపారు. బలహీనవర్గాలవారికి నిర్మించాలని లక్ష్యంగా నిర్ణయించిన ఒక లక్షా 67 వేల గృహాలను ఈ సంవత్సరం మార్చినాటికి పూర్తిచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

బలహీనవర్గాలవారికి గృహనిర్మాణం విషయంలో శాసనసభ్యులతో చర్చించి గ్రామాలలో లే అవుట్ ప్రకారం గృహాలను నిర్మించవలసిందిగా ఈ నెల 25వ తేదీన జిల్లా కలెక్టర్లకు జి.వో నెం.51 ద్వారా ఆదేశాలు జారీచేసామని ఆయన చెప్పారు.

గత ప్రభుత్వహయాంలో జిల్లా ప్రణాళికాబోర్డుల సమావేశాలలో శాసనసభ్యులు చెప్పిన విధంగానే గృహాలను నిర్మించవలసిందిగా ఆదేశాలు ఉండేవని, అప్పుడు శాసనసభ్యులకు ఇష్టమైనవారికి గ్రామాలలో అక్కడక్కడ గృహాలను నిర్మించడం జరిగేదని, అటువంటి అవకతవకలకు అవకాశం లేకుండా ఇప్పుడు గృహాలను గ్రామాలలో ఒకేచోట నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నామని, విక్షత లేకుండా అర్హత ఉన్నవారికి అందరికీ గృహాలను కేటాయిస్తామని మంత్రి తెలిపారు.

50 శాతం గృహాలను షెడ్యూలుకులాలు, తరగతులవారికి కేటాయించవలసి ఉండగా గత ప్రభుత్వం 25 నుంచి 30 శాతం గృహాలను మాత్రమే దామాషా పద్ధతిలో కేటాయించేదని, ఇప్పుడు 50 శాతం గృహాలను షెడ్యూలుకులాలు, తెగలవారికి కేటాయించాలని నిర్ణయంతీసుకున్నామని ఆయన తెలిపారు

పట్టణ గృహనిర్మాణానికి సంబంధించి 31 వేల దరఖాస్తులను హడ్కోకు పంపామని 21 వేల దరఖాస్తులను హడ్కో ఆమోదించిందని ఈ పథకం క్రింద హడ్కో 10,750 రూపాయలు ఇస్తుందని రాష్ట్రప్రభుత్వం వేయి రూపాయలు సబ్సిడీ ఇస్తుందని మంత్రి తెలిపారు.

ఈ పథకం క్రింద జంటనగరాలలో 3 వేల ఇళ్ళను నిర్మించవలసిఉన్నదని ఆయన తెలిపారు.

జంటనగరాలలో కొత్తగా 414 మురికివాడలను గుర్తించి స్లిమ్ అండ్ అప్‌గ్రేడ్ పథకం క్రింద మురికివాడల అభివృద్ధికి 38 కోట్ల రూపాయలను ఇస్తున్నదని, ఈ సంవత్సరం 75 మురికివాడలను అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు.

షెల్టర్ అభివృద్ధి పథకం క్రింద జవహర్‌రోజ్‌గార్ నిధులనుండి ప్రతి గృహానికి 4 వేల రూపాయలు ఇస్తున్నారని, చెయ్యి రూపాయలు ప్రభుత్వం సబ్సిడీక్రింద ఇస్తున్నదని , ఈ పథకాన్ని పట్టణ గృహనిర్మాణపథకంతో కలిపి అమలుజరుపుతామని ఆయన తెలిపారు. కేంద్రప్రభుత్వం ఈ పథకంక్రింద 22 వేల ఇళ్లకు ఆర్థికసహాయాన్ని ఇస్తున్నదని, మిగిలిన గృహాలను రాష్ట్రప్రభుత్వ నిధులతో చేపడతామని మంత్రి తెలిపారు.

రాయచోటి అభ్యర్థి త్వరలో ఖరారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27:

రాయచోటి శాసనసభ నియోజకవర్గానికి జరిగే ఎన్నికకు కాంగ్రెస్ (ఐ) అభ్యర్థిని పార్లమెంటు బోర్డు త్వరలో ప్రకటిస్తుంది. పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ మల్లు అనంతరాములు శనివారంనాడు విలేఖరులకు ఈసంగతి తెలిపారు.

నామినేషన్ల ఘట్టం ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 27:

వచ్చే నెలలో ఎనిమిది రాష్ట్రాలలోనూ కేంద్రపాలితమైన పాండిచ్చేరిలోను శాసనసభ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసుకొవడం ప్రారంభమైంది. ఈ ఎన్నికలకు ఆయా రాష్ట్రాల గవర్నర్లు శనివారం నోటిఫికేషన్ జారీ చేయడంతో ఎన్నికల తతంగానికి నాంది పలికారు. అరుణాచలప్రదేశ్, బీహార్, గుజరాత్, హిమాచలప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్థాన్‌లలోను కేంద్రపాలితమైన పాండిచ్చేరిలోనూ ఫిబ్రవరి 27 న శాసనసభ ఎన్నికలు జరుగుతాయి. నామినేషన్లుదాఖలు చేసుకునే గడువు ఫిబ్రవరి 3 తో ముగుస్తుంది. 5 న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఏడవతేదీన నామినేషన్ల ఉపసంహరణ గడువుపూర్తవుతుంది. ఎన్నికల ప్రక్రియ మొత్తం మార్చి 3 తో ముగుస్తుంది.

5 పార్లమెంట్ నియోజకవర్గాలలోను, 17 శాసనసభ నియోజకవర్గాలలోనూ ఉపఎన్నికలకు కూడా నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. వీటిలో గత నవంబర్ లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ నిలిపివేసిన మూడు లోక్‌సభస్థానాలు, ఏడు శాసనసభస్థానాలు కూడా వున్నాయి.

21 కోట్ల 39 లక్షల మంది వొటర్లు ఓటువేసే కొత్త శాసనసభలకు మొత్తం 1589 మంది సభ్యులను ఎన్నుకోవలసి ఉంది.

శాసనసభ ఎన్నికలకు నాందీ పలుకుతూ హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ వైస్ అడ్మిరల్ ఆర్.కె.ఎస్. గాంధి శనివారం నోటిఫికేషన్ జారీ చేశారు. దీనితో 68 శాసనసభ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసుకోవడం ప్రారంభమవుతుంది.

అయితే మూడు గిరిజన శాసనసభా నియోజకవర్గాలకు మాత్రం మే లేదా జూన్‌లో ఎన్నికలు జరుగుతాయి.

నగరంలో రిపబ్లిక్ దినోత్సవాలు

హైదరాబాదు, జనవరి 27:

జంటనగరాలలో వివిధ సంస్థలు ఎంతో ఆనందోత్సాహాలతో రిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరుపుకున్నారు. దేశసమగ్రత, జాతిఐక్యత, మతసామరస్యం పరిరక్షణకు ప్రతిబూనారు.

రైల్వేరిక్రియేషన్‌క్లబ్

రైల్వేక్రీడాప్రాంగణం కవాతు జరిగింది. డ.మ. రైల్వే జనరల్ మేనేజరు శ్రీ నరసింహన్ జాతీయ పతాకావిష్కరణ గావించి రక్షకదళం వందనాన్ని స్వీకరించారు. ఆయన ప్రసంగిస్తూ జాతి పురోభివృద్ధి కృషిలో రైల్వేల ప్రముఖ పాత్రను ప్రస్తావించారు. డ. మ. రైల్వేనిటా మిగులు విడులమ పుష్టిస్తోందని 88-89 లో 20 కోట్లు ఫికరమిగులుని సాధించి చెప్పారు. ప్యాసింజరు రిజర్వేషన్ కంప్యూటరీకరణం, విజయవాడ-హైదరాబాద్ మార్గం విద్యుదీకరణ, విజయవాడ వద్ద మూడవ రైలు వంతెన వంటి ప్రాజెక్టులను గురించి తెలిపారు. రైల్వే రక్షకదళానికి రు. 2 వేలు అవార్డు, బ్యాంకుకు రు. 500 నగదుబహుమతి ప్రకటించారు.

బి.జె.పి. కార్యాలయాలు

కిషన్ గంజ్, ఉస్మాన్‌గంజ్, బేగంబజారు, గోషామహల్, ముర్రంబస్తీ, ఇమ్లిబన్, లలోను ఎర్రజెండ్ల సంఘం అధ్యర్యంలోను పతాకావిష్కరణలు జరిగాయి. శ్రీ బండారుదత్తాత్రేయ ఫెడరల్ ప్రజాతంత్ర వ్యవస్థనురుద్దరణ జరగాలని ఆయన తమ ప్రసంగంలో సూచించారు. దేశసమగ్రత, ఐక్యత కాపాడాలని ఉద్బోధించారు.

ఇందిరాగాంధిచౌరాస్తా

ఇందిరాయువజన సంక్షేమసంఘం అధ్వర్యాన జరిగిన సభకు శ్రీ కె.ఎల్. లింగం అధ్యక్షతవహించారు. శ్రీ జె. ప్రకాశరావు పతాకం ఆవిష్కరించారు. శ్రీ నందయ్య, శ్రీశంకర్, శ్రీ బాబూరావు ప్రసంగించారు.

చంచల్ గూడాజైలు

ప్రముఖ సాహిత్య సాంస్కృతిక సంస్థ చైతన్య ఆర్ట్ థియేటర్స్ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను 26వ తేదీ సాయంత్రం చంచల్ గూడా కేంద్ర కారాగారములో నిర్వహించి ఖైదీలను సంతోషపరిచారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్యఅతిథి శ్రీ వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ క్షణికమైన ఉద్వేకం, ఆవేశానికి లోనై చేసే తప్పుకు మీరంతా శిక్ష అనుభవిస్తున్నారేకాని నిజంగా మీలో చాలామంది మేధావులు, సాంఘిక సేవాకర్తలు వున్నారు. ఉదాహరణకు జైలుఅధికారులలో అర్థగంట వరకు విద్యుత్తు అవరోధం ఏర్పడినా మీరు క్రమశిక్షణలో ఎక్కడివారు అక్కడేవుండి మీ నిజాయితీని నిరూపించుకొన్నారు. అని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన శ్రీ టి.యస్. రావు మాట్లాడుతూ గతంలో కంటే ఖైదీలకు యిప్పుడు ఎన్నో సదుపాయాలను కల్పిస్తున్నారు. శ్రీ బాబురావు, శ్రీ ఉండేమాల కొండారెడ్డి, శ్రీ గుమ్మడి జోషప్ శ్రీ సారీష్ గాంధి, శ్రీ రావూరి భరద్వాజ, ప్రసంగించారు. శ్రీ కె.కె. రాజా కార్యదర్శి నివేదిక సమర్పించారు. సభాకార్యక్రమానికి ముందు శ్రీ పరమేశ్వర్ మిమిక్రీ, శ్రీ రమేష్‌మర్రి మేజిక్, బేబీ సౌజన్య జానపదనృత్యం, శ్రీ రవికిరణ్ శశికాంతల వాద్యసంగీతం, కుమారి కళ్యాణి, బేబి రాగమయుల గాత్రసంగీతం ఖైదీలను ఎంతో ఉత్సహపరిచాయి. మధ్యమధ్యలో ఖైదీలు సంగీతాలాపన చేశారు.

నెహ్రూనగర్

నెహ్రూనగర్ రెసిడెన్షియల్ అసోసియేషన్ భవన ఆవరణలో శ్రీ కావర్తి క్రిష్ణ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ జి. జలందర్, కౌన్సిలర్ వ్యాయామాలను ప్రారంభించారు. సంఘం అధ్యక్షులు శ్రీ రామకచ్చల ముత్తయ్య, సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ సత్యనారాయణ ప్రసంగించారు.

ఉప్పల్ కాంగ్రెసుకార్యాలయం

ఉప్పల్ మున్సిపాల్టి చైర్మన్ శ్రీ శివారెడ్డి, వైస్ చైర్మన్ శ్రీ మహమద్ అబీద్ రసూల్ ఖాన్, గౌరవ కౌన్సిలర్స్, పట్టణ కాంగ్రెస్‌కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ సదానంద్, కార్యదర్శి బి. హనుమంతరావు, పార్టీకమిటీ కార్యవర్గసభ్యులు హాజరయ్యారు.

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్

41వ గణతంత్ర దినోత్సవము ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ డి. యచ్. సురేందర్ ఆధ్వర్యంలో జరుపబడినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా మంత్రి శ్రీ వి. హనుమంతరావు పతాక ఆవిష్కరణము చేసి యువకులకు సందేశము ఇచ్చారు. శాంతి యుత సమర సమన్వయకు ప్రతీకగా నిలిచిన భారతదేశాన్ని ముక్కలుగా చేసి ప్రశాంత భారతదేశంలో అశాంతి రేపడానికి స్వార్థపరులు కుట్రలు పన్నుతున్నారని, దాని ఫలితమే పంజాబ్, కాశ్మీర్‌లో జరుగుతున్న దౌర్జన్యకర సంఘటనలని అన్నారు, ఐక్యత కాపాడాల్సిన బాధ్యత యువకుల పైన ఎంతగానో ఉన్నదని నొక్కి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ డి. యచ్. సురేందర్ మాట్లాడుతు, యువజన క్రీడా శాఖామంత్రి శ్రీ.పి. హనుమంతరావు యువకుల సాధక బాధకాలను మరియు నిరుద్యోగ సమస్యను పరిష్కరించి యువకులకు న్యాయం చేకూర్చవలసిందిగా విజ్ఞప్తి చేశారు. యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ రవికుమార్ శ్రీ అరవింద్, శ్రీ లక్ష్మణ్, శ్రీ సత్యనారాయణ తదితరులు కూడా ప్రసంగించారు.

నెహ్రూ సేవాభవన్

దోమలగూడలోని నెహ్రూ సేవా భవన్‌లో రాష్ట్ర భారత్ సేవక్ సమాజ్ ఆధ్వర్యములో 41 వ గణతంత్ర దిన మహోత్సవము జరుపబడినది. సమావేశానికి నగర శాఖ ఛేర్మన్ శ్రీ కంది వెంకటేశ్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర సమాజ్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. షేక్‌సాహెబ్ మాట్లాడుతూ రాష్ట్రములో ప్రతి జిల్లాలో గ్రామీణ స్త్రీలకు జాతీయము చేయబడిన బ్యాంకుల సహకారముతో వందకుట్టుమిషన్‌లు ఇచ్చుటకు సన్నాహాలు జరిగాయని తెలిపారు.

గ్రామీణ నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి కల్పించే కార్యక్రమము క్రింద ప్రతి జిల్లాలో కనీసం వందమందికి బ్యాంకుల ద్వారా ఋణసహాయం అందించుటకు కార్యక్రమము రూపొందించబడిందని త్వరలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహకారాలతో గ్రామీణ, పారిజన, గిరిజన బలహీనవర్గాల పక్కాగృహాలు, ఇంటింట మరుగుదొడ్లనిర్మాణ కార్యక్రమం ప్రారంభించబడగలదని ప్రతి జిల్లాలో మార్చి నెలలో ఒక జిల్లాస్థాయి జాతీయ సమైక్యతా శిబిరాలు నడుపుటకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ కంది వెంకటేశ్ శ్రీమతిజానకి ప్రసంగించారు కుట్టుశిక్షణ పొందిన 20 మంది స్త్రీలకు శ్రీ ఎస్.షేక్ సాహెబ్ ప్రశంసా పత్రాలను అందచేశారు.

తొలుత ఉదయం ఎస్. షేక్ సాహెబ్ సమాజ్ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ టి. నరసింహారావు వందన సమర్పణ గావించారు.

అసమర్థురాలు బెనజీర్

కరాచి, జనవరి 27:

శ్రీమతి బెనజీర్ భుట్టో ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పాకిస్తాన్ ప్రతిపక్షాలు బ్రహ్మాండమైన ర్యాలీని నిర్వహించాయి.

శ్రీమతి బెనజీర్ భుట్టో ప్రభుత్వం అసమర్థంగా, అవినీతికరంగా, అవకతవకలతో తయారైందని వారు విమర్శించారు. పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ పాలనకు వ్యతిరేకంగా ప్రతాభిప్రాయాన్ని సమీకరించే కృషిలో భాగంగా ప్రతిపక్ష సంయుక్త వేదిక, మహతిర్‌క్వామి ఉద్యమ సంస్థ (ఎం.క్యు.ఎం) ఈ ర్యాలీని నిర్వహించాయి. ఇస్లామిక్ ప్రజాస్వామ్య కూటమి నాయకుడు నవాజ్ షరీఫ్, గులాం ముస్తాఫాజతోయి, ఎం.క్యు.ఎం నాయకుడు అల్తాఫ్‌హుస్సేన్ వలీఖాన్, వృద్ధరాజకీయ నాయకుడు నవాబ్‌జాదా నస్రుల్లాఖాన్, ఖాజీహుస్సేన్‌అహ్మద్ యీ ర్యాలీలో ప్రసంగించారు.

పాకిస్తాన్ నిర్మాత మహమ్మద్ ఆలీ జిన్నా సమాధి ఎదురుగా యీ ర్యాలీ జరిగింది. సెప్టెంబర్‌లో యిదే స్థలంలో శ్రీమతి బెనజీర్ ప్రసంగించారు.

బంగ్లాదేశ్‌నుండి వచ్చిన బీహారీలను వెనక్కు పంపాలని, సింధీయేతర రైతులు, విద్యార్థులపట్ల విషక్షపూరిత విధానాలకు స్వస్తి పలకాలని యీ ర్యాలీలో డిమాండ్ చేశారు.

ఈ ర్యాలీ శ్రీమతి బెనజీర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెల్లుబుకుతున్న ప్రజాభిప్రాయానికి నిదర్శనమని, ఆమె ప్రభుత్వం వెంటనే రాజీనామా చేయాలని ఇస్లామి జమూరి ఇత్తిహాద్ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ గఫూర్ అహమ్మద్ అన్నారు. ప్రతిపక్షాల సమైక్యంగా దేశపాలనను స్థిరీకరించడానికి సిద్ధంగా వున్నాయని ఆయన అన్నారు.

ఈ ర్యాలీ సందర్భంగా ముందు జాగ్రత్త చర్యగా సైన్యం, పారామిలటరీ దళాలు సన్నద్ధంగా వున్నాయి. శ్రీమతి బేనజీర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ, దేశీయాంగ విధానాలను ప్రతిపక్షనేతలు విమర్శిస్తుండగా ప్రజలు పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

మండేలాతో మాట్లాడవద్దు

జోహన్స్‌బర్గ్, జనవరి 27:

శ్వేతజాతీయులు లొంగిపోవడమే జైలులో వున్న ఆఫ్రికా నేషనల్ కాంగ్రెస్ నాయకుడు నెల్సన్ మండేలా లక్ష్యం కనుక ఆయనతో చర్చలు నిలిపివేయాలని దక్షిణాఫ్రికాలోని శక్తివంతమైన మితవాద, వర్ణవివక్షానుకూల రాజకీయపక్షం నాయకుడు అంద్రీస్ ట్రూనిచ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నెల్సన్ మండేలాతో సంప్రదింపులు జరపడంవల్ల "ఈ దేశ పౌరులకు మండేలా హక్కును గుర్తించినట్లు కాగలదు"ని ఆయన అన్నారు. "దేశద్రోహి నేరానికి పాల్పడిన వ్యక్తి మండేలా" అని ఆయన విమర్శించారు.

"మండేలా కానీ, ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ కానీ కోరుతున్నది పౌరికి అధికారం బదలాయించడం! అది జరగకపోతే హింసకు దిగుతామని వారు బెదిరిస్తున్నారు" అని ఆయన అన్నారు. "శ్వేతజాతీయులు తమకు లొంగిపోవాలన్నదే వారి లక్ష్యం. శ్వేతజాతీయులు తమ గోతిని తామే తవ్వుకునే చర్యలు జరపవలారని స్పష్టం చేయాలి" అని ట్రూనిచ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నోరియేగాకు బెయిల్ 'నో'

మైయామి, జనవరి 27:

పదవీచ్యుతుడై, అమెరికాలో విచారణకు గురవుతున్న పనామా నియంత జనరల్ నోరియేగాకు బెయిల్ ఇవ్వకూడదని అమెరికా ఫెడరల్ న్యాయమూర్తి ఆదేశించాడు.

జనరల్ నోరియేగా తరపున న్యాయవాదులు, నోరియేగాను యుద్ధ ఖైదీగా ప్రకటించి, అమెరికా, పనామాలకు కాకుండా తటస్థ దేశానికి పంపించివేయాలని కోరారు. అయితే ప్రభుత్వ న్యాయవాదులు మాత్రం నోరియేగాకు బాంకు డిపాజిట్లు, ఇళ్లు వంటి ఇతర ఆస్తులు దాదాపు 3 కోట్ల డాలర్ల ఆస్తులు ఉన్నాయని, అతడిని వదిలిపెడితే పారిపోగలడని వాదించారు.

రహస్యసైనిక కార్యకలాపాలలోనూ, ప్రతిహింసాత్మక చర్యలలో నోరియేగా సిద్ధహస్తుడని, అతనికి ఇప్పటికీ సైనికుల మద్దతు ఉందని అ

కలుషబాల తప్పక చదవండి

భారతప్రభుత్వం

సెంట్రల్ వాటర్ కమీషన్,
ఎగువ గోదావరి డివిజన్, 10-3-281,
హుమాయూన్ నగర్, హైదరాబాదు-28

P.C. AT-386-ఒక దానిని (ఒక మాథమాటికల్ కో ప్రోసెసర్‌తో సహా) సరఫరాచేయుటకై సీలు వేసిన టెండర్లు కోర బడుచున్నవి.

స్పెసిఫికేషన్స్, నియమనిబంధనలతో కూడిన టెండర్ డాక్యుమెంట్లను రూ 32/- లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అప్పర్ గోదావరి డివిజన్, సెంట్రల్ వాటర్ కమిషన్, హైదరాబాదు-500028 ఏ.పి. వారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రెడ్‌హిల్స్ బ్రాంచ్, హైదరాబాదు వద్ద చెల్లించ బడునట్లు తీసికొన్న డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించి 5-2-90 వరకు పై కార్యాలయం నుండి పొంద వచ్చును.

davp 540(320)89.

దక్షిణమధ్యరైల్వే

8-12-1989 నాడు తుని రైల్వేస్టేషన్ సమీపంలో రైలు నం. 7008 గోదావరి ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ప్రమాదం గురించి

నష్టపరిహారం క్లెయిమ్‌లకు ప్రాధాన్యత.

పైన చెప్పిన ప్రమాదం ఫలితంగా వ్యక్తిగతంగా గాయపడినందుకుగాని, లేదా, మరియు ప్రయాణీకునితో వెంటనున్న జంతువులు లేదా వస్తువులు పోయినందువల్ల నష్టపరిహారం నిమిత్తం భారతీయ రైల్వేల చట్టం 1890 లోని సెక్షన్ 82-c క్రింద రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్, సికిందరాబాదు బెంచ్ వారికి రిజిస్టర్ పోస్టు ద్వారా గాని, వ్యక్తిగతంగాగాని లేదా అధికారం ఇవ్వబడిన లీగల్ రిప్రజెంటేటివ్ ద్వారాగాని క్లెయిమ్ చేయవచ్చును. యీ క్లెయిమ్‌లను అడిషనల్ రిజిస్ట్రార్, రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్, సికిందరాబాదు బెంచ్, IRISET మెయిన్ గేటు ఎదుట, రైల్వే ఆఫీసర్స్ కాలనీ, సౌత్ లాలాగూడా, సికిందరాబాద్. 500017 వారివిరువనామాకు 7-12-1990 నాడు లేదా అంతకుముందుగా పంపవలెను.

రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ (ప్రొసీజర్) రూల్సు 1989 యొక్క ఫారం -II నందు దరఖాస్తులు వుండవలెను వాటిని మంచి నాణ్యతగల కాగితం మీద ఒక ప్రక్క డబుల్ స్పేస్‌లో చక్కగా టైపు చేయవలెను.

దరఖాస్తులను ట్రిప్లికేటులో సరిగా సంతకం చేసిపంపవలెను.

గమనిక:- పాత దరఖాస్తుపారములను యీ క్రింది సంతకందారుని నుండి స్వయంగా గాని, లేదా పోస్టుద్వారాగాని పొందవచ్చును.

చీఫ్ క్లెయిమ్స్‌ఆఫీసర్,
దక్షిణ మధ్యరైల్వే
సికింద్రాబాదు, 500371

PUB 686/89-90

RAILWAY RECRUITMENT BOARD, SECUNDERABAD

Employment Notice No. 1/89(UR)

Post.NTPC Scale:Rs. 950-1500(RSRP)
Rs. 975-1540(RSRP)

The following are the Roll Numbers of candidates who have been declared as qualified for interview on the basis of the written examination conducted by RRB/SC on 12-11-89.

Interviews are proposed to be conducted during the month of February, 1990 for the following Candidates. Call letters to attend the interview will be despatched individually.

The candidates whose Roll Numbers are mentioned below will please make inquiries with RRB Office in case they do not receive call letters within a fortnight.

ROLL NUMBERS:-

11300039 , 063, 468, 834, 930, 1124, 1484, 1506, 1525, 1689, 1749, 1912, 1925, 1932, 1951, 2044, 2104, 2118, 2193, 2369, 2489, 2737, 2792, 3195, 3401, 3415, 3445, 3494, 4137, 4296, 4398, 4713, 4723, 4742, 4766, 4783, 4915, 4954, 4962, 5146, 5390, 5392, 5716, 5866, 5867, 6468, 6517, 6655, 6702, 7393, 7396, 7412, 7687, 7767, 7844, 8512, 8616, 8714, 8779, 9038, 9465, 9580, 9657, 9686, 9808

11310064 ,449, 462, 499, 537, 614, 711, 798, 1062, 1447, 1606, 1685, 2336, 2364, 2406, 2414, 2534, 2821, 3133, 3208, 3814, 4088, 4214, 4216, 4306.

11900053

12300159 530, 655, 759, 1394, 1508, 1535, 3066, 3216, 3263, 3358, 3455, 3568, 3829, 4989, 5043, 5120, 5423, 5864, 5884, 6203.

12400136

13300111 591, 664, 789, 852, 1165, 1460, 1573, 1618, 1728, 1863, 1900, 2605, 2804, 2828, 3072, 3295, 3412, 3460, 3553, 3643.

14300630, 694, 956, 1568, 2673, 2743.

15300008, 085, 624, 793, 870, 1064, 1275, 2425, 2719, 2732, 2852, 2858, 2890, 3009, 3031, 3034, 3760, 3762, 3955, 4437, 4479, 4493, 4524, 4679.

16301518

17300316, 505, 648, 691, 943, 1238, 1283, 1343, 1345, 1530.

18300086, 161, 412, 778, 912, 1304.

19300154, 877, 1236, 1517, 1754.

21300681, 813, 1373, 1539, 1904, 1919, 2386, 3284, 3691, 3921, 4038, 4082, 4842, 5102, 5263, 5697, 5843, 6203, 6464, 6718, 6797, 7038, 7111, 7636, 7889.

21900096, 130.

22300381, 511, 798, 974, 1238, 2502.

23300973

23400013

24300084, 732

27300179

28300046, 352, 536, 862

29300302, 647, 745

(Total Two hundred Thirty Two only)

sd/-
for Chairman.
23-1-90.

Printed and Published for Nageswara Rao, Estates Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, 1-2-365/5, Gaganmahal, Domalguda, Hyderabad-29. Editorial Adviser: S. Radhakrishna, Editor: C.V. Ramanamurthy, Rao (Hyderabad), Phones: Business: 68092, Editorial: 68037

చిన్న పత్రికల సంపాదకులకు రైల్వే పాస్‌లు, కన్సెషన్లు

హైదరాబాదు, జనవరి 25: రచయితలు, చిన్నపత్రికల సంపాదకులు వారి సంస్థ మహోన్నతులకు హాజరయ్యేనిమిత్తం ప్రయాణించేటప్పుడు రైల్వే పాస్‌లివ్వాలని, తమవనులపై వెళ్లేటప్పుడు సగం ఛార్జీల సౌకర్యం యివ్వాలని రైల్వే మంత్రి శ్రీ ఫెర్నాండెజ్‌కు శ్రీ పోతుకూచి సాంబశివరావు విజ్ఞప్తి చేశారు.

బియ్యం పై పన్నులు తీస్తే కిలో మూడురూపాయలే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27: బియ్యం మీద పన్నులు విధించక స్వేచ్ఛగావదిలివేస్తే బియ్యం కిలో ఒక్కంటికి గ్రామాల్లో మూడు రుపాయలకు, పట్టణాల్లో మూడు రుపాయలయాభై పైసలధరకు అందరికీ అందుతాయని ఆంధ్రప్రదేశ్ నాన్ ట్రేడింగ్ రైస్‌మిల్లర్ల సంఘం సోమవారం ప్రభుత్వానికి సమర్పించిన మెమొరాండంలో పేర్కొంది.

చౌకబియ్యం ధరలు సవ్వయి తదితర విషయాలపై నాన్ ట్రేడింగ్ రైస్‌మిల్లర్ల సంఘం పౌరసరఫరాల కమీషనర్‌తో ఈ నెల 18 న చర్చలు జరిపినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

అల్పసంఖ్యాకులకు మరిన్ని వరాలు

న్యూఢిల్లీ, జనవరి 27: అల్పసంఖ్యక వర్గాల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు ప్రకటించింది. మత కలహాల వల్ల నష్టపోయిన వారికి పునరావాసం సహాయం కల్పిస్తామని పేర్కొంది

మైనరిటీల సంక్షేమానికి 15 సూత్రాలనందించే మంత్రి వర్గ సంఘం ప్రధాని శ్రీ వి.పి. సింగ్ అధ్యక్షతన సమావేశమై ఈ నిర్ణయాలు ప్రకటించింది. పెద్ద ఎత్తున హింసాకాండ మతకలహాలో జరుగుతున్నందున ఆకేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయాలని కూడా నిర్ణయించింది.



జాతీయస్థాయిలో బ్లాక్‌బెల్ట్ పాంధిన ఆలేరు వేణు

జాతీయస్థాయిలో ఆలేరు వేణుకు బ్లాక్‌బెల్ట్

ఆలేరు, జనవరి 27: షోటోకాన్ కరాటే అసోసియేషన్ వారు బొంబాయిలో నిర్వహించిన 6వ అఖిల భారత కరాటే పోటీలలో నల్లగొండజిల్లా ఆలేరుకు చెందిన కరాటేఇన్‌స్ట్రక్టర్ శ్రీ కోటంరాజు వేణుగోపాలరావుకు వుత్తమ శ్రేణిలో బ్లాక్‌బెల్ట్ లభించింది. ఈనెల 12న హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో ఈ అకాడమీ వారు నిర్వహించిన రాష్ట్ర కరాటే టోర్నమెంట్ బహుమతి ప్రధాన సభలో బహుమతిని రాష్ట్ర క్రీడల మంత్రి శ్రీ వేణుకు అందజేశారు. (కం)

గాంధీభవన్‌లో రిపబ్లికి దినోత్సవ సందర్భంగా పతాకావిష్కరణ చేస్తున్న పీ.సీ.సీ. అధ్యక్షుడు శ్రీ మల్లు అనంతరాములు.

లయన్స్‌సేవలువినియోగించుకోండి

కదిరి, జనవరి 27: స్థానిక విద్యార్థులు సమస్యలు అధికంగా ఉన్నా ప్రధాన సమస్యగా కదిరి శ్రీ తాయి సూర్యనారాయణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైన్సు డిగ్రీ తరగతులు ప్రారంభించాలని గత 10 సంవత్సరాలుగా విద్యార్థులు ధర్నాలు, తరగతుల బహిష్కరణలు, నిరాహారదీక్షలు చేస్తూ వచ్చారు. గతంలో ఉన్న శాసనసభ్యుడు శ్రీ అబ్దుల్ రసూల్ సైన్సు డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేసినా సైన్సు కార్యదర్శి కార్యాలయంలో ఫైలుకు కొర్రు పడి అక్కడే ఆగిపోయినట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో ప్రస్తుత శాసనసభ్యులు శ్రీ మహమ్మద్ షాకీర్ లాల్ భాట్యాల మాట్లాడుతూ దేశంలో ఎన్నో స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయని, కాని ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరించడంతో పాటు అనేక ప్రజా సమస్యలను దృష్టిలోపెట్టుకొని నిస్సహాయులుగా వుంటున్న గ్రామీణ బీద ప్రజానీకానికి వైద్య, విద్యా, క్రీడా అభివృద్ధి రంగాలకు చేయూత నిచ్చి ప్రజలను జాగృతం చేయాలనే తపనతో వెలసిన లయన్స్‌క్లబ్‌ల సేవలు ప్రజలు వినియోగించుకొని మానవతాదృక్పథంతో ఒకరికి ఒకరు సహకరించుకొని దేశంలోని దారిద్ర్యాన్ని రూపుమాపుటకు కృషి చేయాల్సిన అవసరమున్నదని అన్నారు. లయన్స్‌క్లబ్ వంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలను దేశంలోని ప్రతి గ్రామీణ ప్రజలేకాక పట్టణంలో నివసిస్తున్న బీదవర్గాల కుటుంబాలు సైతం వారికి ఆర్థిక సహాయంతోపాటు అనేక రంగాలలో బీదవర్గాలను ఆదుకోవాలని వివిధ కార్యక్రమాలను సమీక్షించి నిర్వర్తించుచున్నదని అన్నారు. కుల, మత, విచక్షణ లేకుండా అన్ని మతాల, అన్ని కులాలవారికి సహకారం అందించుటకు లయన్స్‌క్లబ్‌లు అహోరాత్రులు శ్రమిస్తున్నాయని అన్నారు. ఎందరో బీదవర్గంలోని కుటుంబాలలో ఆర్థిక స్థోమతకు నోచుకోలేని వారికి కావలసిన వైద్య సేవలను గుండెచికిత్సతోపాటు ఆపరేషన్ కొరకు కావలసిన ఆర్థిక సహాయాన్ని కూడా లయన్స్ క్లబ్‌లు సహకరించడం జరుగుతూనే వుందని శ్రీ పి.ఎస్.భాట్యాల అన్నారు.

నమూపేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మక్తల్ శాసనసభ్యుడు లయన్ శ్రీ సి. నర్సిరెడ్డి ప్రసంగిస్తూ తనకు లయన్స్‌క్లబ్‌లో మెంబర్‌షిప్ కావాలని ఉత్సాహం లేనప్పటికి తనను లయన్‌క్లబ్‌లో మెంబర్‌గా చేర్చుకొని అట్టడుగున ఉన్న బీద ప్రజానీకానికి సేవలు చేసేందుకు వీలు కల్పించిన లయన్స్‌క్లబ్ ప్రశంసించదగినదని అన్నారు. దేశంలో ఎందరో మారుమూల గ్రామాలలో చాల సంతోషంగా జీవనం గడిపేవారు, ఎంతో అవస్థలతో, దుఃఖంతో జీవనం కొనసాగించేవారు లేకపోలేదని, ఒక్క పూట తిండికి నోచుకోలేని నిర్భాగ్యులను ఆదుకోవాలని ఆలోచించలేదని, కేవలం 'ఐ' క్యాంపులు నిర్వహించడంవల్ల దారిద్ర్యంతో అలమటిస్తున్న బడుగువర్గాల ప్రజలను ఉద్ధరించామని అనుకోవడం సరిపోదని, బీదవాడు సంఘంలో సుఖంగా జీవనం గడుపేందుకు వారికి న్యాయం చేకూర్చే బాధ్యత వచ్చే విద్యా సంవత్సరంలో సైన్సు కోర్సులు ప్రారంభం చేయిస్తామని హామీ ఇచ్చినా, సైన్సు తరగతులు ప్రారంభమయ్యేవరకు చిక్కు సమస్య తీరదని విద్యార్థులు తెలుపుతున్నారు. డిగ్రీ కళాశాలలో సైన్సు తరగతులు లేనందువల్ల 60 వైళ్ళ దూరంలోగల అనంతపురం, మదనపల్లెకు పోవలసివున్నది. అర్థికపరమైన ఇబ్బందులతో విద్యార్థులు ఆశలు చంపుకొని ఇతర కోర్సులు చదువుతున్నారు. ఈ ఏడాది డిగ్రీ సైన్సు కోర్సును ప్రారంభించవలసిన అవసరం ఎంతైనా వున్నది.

ఈ సమస్యలతోబాటు జిల్లాలో ప్రతి ఏడు సంభవిస్తున్న కరువును పారద్రోలడానికి నదీ జలాల విషయమై శాసనసభ్యులు ముఖ్యమంత్రి దృష్టికి ఇదివరకే తెచ్చారు. జిల్లాలోని దక్షిణ తాలూకాలైన కదిరి, పెనుకొండ, మడకశిర, హిందూపురం ప్రాంతాలలో ప్రతి ఏడాది కరువు కాటకాలతో రైతులు పంట చేతికి అందక నష్టపోతున్నారు. అప్పులు తీర్చలేని స్థితిలో వున్నారు. కేంద్రం అమలు చేస్తానన్న రుణాలు మాఫీ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేసి పేదరైతుల రుణాల మాఫీలను త్వరలో ప్రవేశపెడితే బాగుండునని రైతులు కోరుతున్నారు. (కం)

ద్విసభ్యవ్యవస్థపై భిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, జనవరి 27: దేశంలో 1990 దశకంలో ద్విసభ్య వ్యవస్థ ఆవిర్భవించడంపై ప్రముఖ రాజకీయవేత్తలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రంట్‌ల రూపంలో అయినా సరే ద్విసభ్యవ్యవస్థ ఇక్కడ కొనసాగుతుందని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి (జ), శ్రీ సురేంద్రమోహన్ (జ.ద) అభిప్రాయపడుతున్నారు. కాని శ్రీ హరికిషన్ సింగ్ సురజిత్ (క.మా) మాత్రం భారత్‌లో బహుళపక్ష వ్యవస్థ వుండితీరుతుందని అన్నారు.

'ఇండియా సొసైటీ' అధ్వర్యాన 24రాత్రి "1990 దశకంలో రాజకీయరంగన్వరూపం" పై జరిగిన చర్చలో రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ప్లానింగ్ కమిషన్‌సభ్యుడు శ్రీ జె.డి. సేథి సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ సేథి చర్చ ప్రారంభిస్తూ యీ దశకం "చాలా ప్రమాదకరమయినది"గా వర్ణించారు. ఆర్థిక సంక్షోభం పొరుగు దేశాలతో సంబంధాలు ముఖ్యాంశాలుగా పేర్కొన్నారు. పాలక వర్గాలకు యీ దశకం ఒక "పరీక్ష" వంటిదిగా వర్ణించారు. తూర్పుఐరోపాలో మార్పులు చాలా గొప్ప రాజకీయపరిణామంగా శ్రీ జస్వంతసింగ్ తెలిపారు.

"వినిమయదారులు సాగించిన దాడియిది" అన్నారు. తూర్పు ఐరోపా ప్రభుత్వాలను వారే కూల్చివేశారని చెప్పవచ్చునన్నారు. భారత్ ఇతరదేశాలతో సంబంధాలపై పునరాలోచన చేయాలని కోరారు. విబంధ వుద్యోగ స్వరూపం ప్రతిబింబించాలని చెప్పారు.

'సీమ' నివేదికలు ప్రచురించండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27: రాయలసీమకు చెందిన 4వ క్లాస్ పరిధిలోని ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం నియమించిన ముగ్గురు ఐ.ఎ.ఎస్.అధికారుల కమిటీ మరియు ఏకసభ్య కమీషన్ నివేదికలను వెంటనే ప్రచురించాలని రాష్ట్ర నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది.

సంఘం అధ్యక్షుడు శ్రీ పి.వి.రమణయ్య, కార్యదర్శి శ్రీ జి.పూర్ణచంద్రరావు ఈ విషయమై ఒక ప్రకటన విడుదలచేశారు. స్థానికేతరులు ఎంత మంది వివిధ జోన్‌లలో పనిచేస్తున్నారో గుర్తించాలని కోరారు. సచివాలయంలో ప్రాంతాలవారీగా తగిన శాఖలలో అధికారులను నియమించాలని కూడా వారు కోరారు.



మద్దిరాల గ్రామసర్పంచ్ శ్రీ ఎం.సత్యం.

గ్రామాభివృద్ధికి కలసిరండి

తుంగతుర్తి, జనవరి 27: (నవవార్త) తమ గ్రామ సేవలను, అభివృద్ధి కార్యక్రమాలను చూచి ఓర్వలేనివారు తనపై అనేక ఆరోపణలు చేస్తున్నారని, అమాయక గ్రామస్థులను తనపై ఆరోపణలతో వారిని మభ్యపెడుతున్నారని తుంగతుర్తి నియోజకవర్గ మద్దిరాల గ్రామ సర్పంచ్ శ్రీ మిట్టకోల సత్యం ఆవేదన వ్యక్తం చేశారు.

తాను సర్పంచ్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిననాటినుండి నేటివరకు అనేక గ్రామాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టానని, అంధకారంలో మ్రగ్గుచున్న మద్దిరాల గ్రామానికి 35 వీధి దీపాలు వెలిగించానని, మంచినీటి కొరత నున్న గ్రామస్థులకు పూడికలు తీయించి నీటి కొరత కొంతవరకు తీర్చి, గత వర్షాలకు గ్రామ వీధి రహదారులను మరమ్మత్తులను చేయించానని, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు అదనపు గదుల నిర్మాణం, జవహర్‌రోజ్‌గార్ నిధులనుండి వంతెనల నిర్మాణం మొదలగునవి చేపట్టానని, ఇప్పుడు గ్రామంలో మురికి నీరు పోవుటకు సైడుకాలువల నిర్మాణం చేపట్టాలని, దీని గురించి గ్రామ సభ్యులతో చర్చించాలని అనేక తడవలు పిలిచినా వారు హాజరుకావడంలేదని, గ్రామాభివృద్ధికి కలసివని చేద్దామన్నా సహకరించకపోగా పైగా తనపై అనేక ఆరోపణలు చేస్తున్నారని, త్వరలో రక్షిత నీటి పథకం జవహర్‌రోజ్‌గార్ నిధులనుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి వుండగా స్వార్థపరులు ఈ విధమైన ఆరోపణలు చేయడం సరియైందికాదని, ఇప్పటికైనా కలసిరండని గ్రామాభివృద్ధికి పాటుపడదామని, తనలో తప్పులేమైనా వున్నట్లైతే చూపించవచ్చని వాటిని సరిదిద్దుకుంటానని గ్రామ సేవయే తమ లక్ష్యమని శ్రీ సత్యం చెప్పారు.

టుటుకు ఆక్స్‌ఫర్డ్ డాక్టరేట్

ఆక్స్‌ఫర్డ్, జనవరి 27. జాత్యహంకారాన్ని బహిరంగంగా విమర్శించిన దక్షిణాఫ్రికా ఆంగ్లికన్ బిషప్ డెస్మండ్ టుటుకు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ గౌరవడాక్టరేట్ ఇస్తుంది.

యూనివర్సిటీ సమావేశంలో ఆయనకు గౌరవ డాక్టరేట్ ఇవ్వాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు. సుమారు 70 మంది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఘర్షణలో ఒకరిమృతి

హైదరాబాదు, జనవరి 27: ఇక్కడకు సమీపంలోని కురిందిజినగర్ వద్ద జరిగిన ఘర్షణలో ఒకవ్యక్తి మరణించాడు. 6 గురు గాయపడ్డారు.

ఒక చిట్‌ఫండ్ కంపెనికి 50,000 రూపాయలు కట్టవలసివున్న ఒక మహిళ భర్తపై కంపెనీ ప్రొప్రయిటర్స్, మరికొందరు దాడిచేయగా, ఆ ఇంటి చుట్టుప్రక్కలవారు రంగంలోకి దిగడంతో ఘర్షణ జరిగింది. ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో గాయపడ్డవారు చికిత్సపొందుతున్నారు. నలుగురిని పోలీసులు అరెస్టుచేశారు.

అంతర్జాతీయవిమానయాన సదస్సుప్రారంభం

పనాజి, జనవరి 27: తృతీయ అంతర్జాతీయ విమానయాన సదస్సు ఇక్కడ బుధవారం ప్రారంభమయింది.

ఫ్రాన్స్, కెనడా, పోలండ్, రష్యా, శ్రీలంక, మాల్దీవులు బంగ్లాదేశ్, బ్రిటన్, పాకిస్తాన్, సింగపూర్, కువాయిట్, ఇరాన్, మలేషియా, జోర్డాన్, కెన్యా, భారతదేశం విమానసంస్థల ప్రతినిధులు బెంగుళూరులోని జాతీయ ఏరోనాటికల్ లాబ్, హెచ్.ఎ.ఎల్. పౌరవిమానయాన అధికారులు ఇతర ప్రతినిధులు మొత్తం 50 మంది ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

భారత ఆయిల్ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీ బి.కె.భక్షి ప్రధాన ఉపన్యాసాన్ని ఇచ్చారు.

రాష్ట్రస్థాయి బహుమతి గ్రహీత కుమారి కళ్యాణి

వనపర్తి జనవరి 27: నవవార్త) మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యావైజ్ఞానిక ప్రదర్శనలో వనపర్తి బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని కుమారి కె. కళ్యాణి సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని సాంకేతిక విద్యాశాఖామాత్యులు శ్రీ

కె. ఈశ్వర్‌కుమార్‌చే ప్రథమ బహుమతి పొందింది. రాష్ట్రవిద్యావైజ్ఞానిక ప్రదర్శనను వనపర్తిలో ఈనెల 17నుండి 20 వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో కుమారి కె. కళ్యాణి కూచిపూడి నృత్యం అభినయించి ప్రేక్షకులు , సంబంధిత అధికారుల మన్ననలు పొంది. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి పొందింది.

కుమారి కె.కళ్యాణి విద్యాభ్యాసంతో పాటు వనపర్తిలోని నటరాజ నృత్య అకాడమి ప్రిన్సిపాల్ కుమారి నీరజ అధ్వర్యములో కూచిపూడి నృత్యం అభ్యసించి, పలుప్రదర్శనలు ఇచ్చింది.

కుటీర్
మీ చర్మాన్ని కోమలంగా వుంచుతుంది
దీని అతిముఖ్యమైన మూలపదార్థం వేప

కుటీర్ టాయ్‌లెట్ సబ్బు
అన్ని ఖాదీ భండారములలో లభ్యం
కె.వి.ఐ.సి
గ్రామాభివృద్ధికి దోహదం

మీ పన్ను బకాయి

ఆదాయంపన్ను (ఇతర పన్నుల) రిటర్నులను సమర్పించేందుకు గడువు ఇదివరకే ముగిసింది.

మీ రిటర్న్‌ను సమర్పించారా?

మీరు సమర్పించి ఉండకపోతే---

(1)ప్రతినెల 2 శాతం వడ్డీ చెల్లించాలి.

(2)ఏడేళ్ళ కారాగారశిక్షతోపాటు పైనుకూడ మీరు చెల్లించాల్సి ఉంటుంది.

అందువల్ల మీ సమస్యను మరింత తీవ్రం చేసుకోవడం ఎందుకు?

—వెంటనే రిటర్నను సమర్పించడం ఎందుకు చేయరాదు—ఇదివరకు అవనిచేసివుండకపోతే—?

—రిటర్న్ తయారుచేసేదాకా మీరేం పోగొట్టుకున్నారో మీకు తెలిసే అవకాశం లేదు.

—మీరు రిఫండ్‌ను పొందవచ్చు నేమో!

—పన్నురిటర్నులు తయారుచేయటం ఇప్పుడు చాల సులభం. మీకేమైనా సమస్యకల్గితే మీ అసెసింగ్ ఆఫీసర్‌ను లేదా పన్ను కార్యాలయంలో పౌరసంబంధాధికారిని సంప్రదించండి!

ఆదాయపుపన్ను శాఖ
ఆదాయపుపన్ను విదేశాంతయం(ఆర్ ఎస్ పి+పిఆర్)
కొత్తఢిల్లి-110001

davp 89/1065

దినఫలం

28-1-1990 ఆదివారం
గంటలపంచాంగం

శుక్లనామ సం. పౌషమాస, బ. విదియ, ఆదివారం.

1990వ సం. జనవరి 28, ఆదివారం. అది. శు. విదియ: రా.10-45, ధనిష్ఠ: సా. 7-01. వర్జ్యం: రా. 1-57 మొదలు 3-29 వరకు.

1990వ సం. జనవరి 29, సోమవారం. సోమ, శు. తదియ: రా. 9-11, శతభిష: సా. 6-09. వర్జ్యం: రా. 12-15 మొదలు 1-47 వరకు.

మేషం: సభామర్యాద, రాజకీయంగా మేలు, వ్రతిక్రావ్రకటనయందనుకూలం, విద్యావేత్తల సహాయం. ఒకటేమిటి?

వృషభం : బంధుమిత్రసమాగమం. ఉత్తముల సహవాసం. ఆదాయవృద్ధి, ప్రయాణాలందు ప్రమాదం గమనింపదగిన అంశం.

మిధునం : వ్యవహారరీత్యా అనుకూలం. సజ్జనసాంగత్యం, శుభసమయం. ఉద్యోగమందు మేలు చేకూరనున్నదని గ్రహింపగలుగుతారు.

కర్కాటకం: లలితకళలందు ప్రావీణ్యతగలవారికి సదవకాశాలున్నాయి. చిత్రరంగాన అనుకూలత కొందరకు, ధనలాభం లేదు.

సింహం : ఆదాయమున్నది.వ్యాపారరంగాన అభివృద్ధియున్నది. రాజకీయంగా మేలున్నది. ప్రయాణరీత్యా అనుకూలమే.

కన్య: యత్నకార్యసిద్ధి, సర్వరంగాలందు మేలు, ప్రజారంగాన ప్రసిద్ధి, మాటకు విలువ పెరుగుట గమనింపతగిన అంశం.

తుల: రాజకీయవాదులకు మేలైన దినం. అర్థనం ఎంత ఉన్నా, అధికంగా ఖర్చులు తగులుతాయి. సుఖశాంతులు, వృత్తియందు అనుకూలతగలదు.

వృశ్చికం : సభామర్యాదయున్నది. రాజకీయంగా మేలున్నది. పదుగురలో మాటవిలువగల దినం, సాంఘికంగా మేలైన సమయం.

ధనుస్సు: సర్వవిధాలా అనుకూలం. ఆదరించేవారున్నారు. వ్యాపారరంగాన అనుకూలత యున్నది. దూరం వెళ్లవలసిన అగత్యం

మకరం: వృత్తియందు పెంపు, సుఖశాంతులు, ఉద్యోగరీత్యా 'ప్రమోషన్', కొందరు క్రొత్తవాహనం కొనుటకు ఆస్కారం.

కుంభం: రాజకీయవాదులకు మేలు. ఆరోగ్యం క్రమాభివృద్ధినందుతుంది. మాటకు తిరుగు లేకపోవటం గమనిస్తారు.

మీనం: ఉత్తముల సాంగత్యం లాభదాయకం. నూతన వృత్తి చేపట్టనున్నారు కొందరు. కొందరకు రాజకీయంగా మేలు. పంపిణీదారులకు అనుకూలదినం గ్రహించాలి.

-విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

సూపర్ ఉమన్ 56

—అనంతవరం జనార్దన్

కామ్రేడ్ స్వామి, స్వామి ద్రోహానికి పాల్పడుతున్నాడనే విషయాన్ని విశ్వానికెలా చెప్పాలో ఆమెకు అర్థం కావడంలేదు. రకరకాల ఆలోచనలతో అసహనంగా బెడ్‌మీద అటూ ఇటూ పొర్లసాగింది.

విశ్వంతో తాను స్వామి విషయం చెప్పినా అతడు ద్రోహం చేస్తున్నట్లు నిరూపించే రుజువులు, సాక్ష్యాలు ఏమి తన వద్ద లేవు.

నిద్ర లేచేసరికి బాగా పొద్దెక్కింది. ఆమె ముందు గదిలోకి వచ్చేసరికి విశ్వం మారువేషంలో బ్రేక్‌ఫాస్ట్ చేస్తూ కనిపించాడు. ముఖం నల్లగా ఉంది. పెద్ద పెద్ద మీసాలు, విగ్గు ధరించి, వంచె, షర్టు ధరించిన విశ్వం విరిత వైపు చూసి, "గుడ్ మార్నింగ్" అన్నదాకా ఆమె విశ్వాన్ని గుర్తించలేకపోయింది. తేరుకుని తిరిగి గుడ్ మార్నింగ్ చెప్పేసరికి అతడు నవ్వుతూ లేచాడు.



- కామ్రేడ్ విశ్వం గురించి ఆలోచించింది విరిత. చదువు సంగతి ఎలా ఉన్న సంస్కారం లోపం లేని వ్యక్తి, ఆవేశం ఆరోప్రాణంగా అన్యాయాన్ని ఎదిరించే మనస్తత్వంతో సంఘానికి దూరమైన నిజమైన దేశభక్తుడు. అనవసరంగా ఎవరి దూషించగా తను వినలేదు. మచ్చలేని అతడి వ్యక్తిత్వం, విరిత ప్రవర్తనను కూడా సహించగలిగే ఓర్పు, ముఖంపై ఎప్పుడూ చిరునవ్వు, ఏది ఏమైనప్పటికీ స్వామి అబద్ధం చెప్పాలి, అతడి నిజస్వరూపాన్ని విశ్వానికి తెలియజేయాలి.

ఆమె మెదడులో మొదలయిన ఆలోచన మథనం ఓ స్వరూపానికి రాగానే ఆమె మనసు సంతృప్తితో నిండిపోయింది. ఎప్పుడు నిద్రపట్టిందో ఆమెకు గుర్తులేదు.

ఇంతలో కామ్రేడ్ స్వామి మరో వ్యక్తితో కలిసి వచ్చాడు. విరిత ఆ నూతన వ్యక్తిని చోల్బుకుంది. క్రితం రాత్రి అతనితోనే స్వామి విశ్వం గురించి మాట్లాడుతున్న విషయం ఆమెకు ఫ్లాష్‌లా మదిలో మెదిలింది.

ముగ్గురూ కలిసి రెండు నిముషాలపాటు మాట్లాడుకుని బయటకు వెళ్లిపోయారు. "క్రితం రాత్రి స్వామి అనుమానాస్పదంగా నూతన వ్యక్తితో మాట్లాడుతున్న విషయాన్ని విశ్వానికి చెప్పాలి. కానీ-విశ్వం వాళ్లతోనే కలిసి బయటకెళ్లాడు. తిరిగి రాగానే అతడితో చెప్పాలి" మనస్సులో అనుకుంటూ తన రూములోకి నడిచింది. విరిత స్నానం చేసి రూము నుంచి బయటకొస్తున్న విరిత కాళ్లు అప్రయత్నంగా ఆగిపోయాయి. హరిత మరో వ్యక్తితో గుమ్మం చెలువల మాట్లాడుతోంది. "విశ్వం ఇప్పుడే వెళ్లాడు. అతనితో ఉన్న మరో ఇద్దరిని ఒక ముఖ్యమైన పనిమీద పంపాను. ప్రస్తుతం అతడు ఒంటరిగా పార్కులో కూర్చుని ఉంటాడు." అన్నది. హరిత "అయితే మేము వెంటనే పెళ్లి అతన్ని పట్టేస్తాం" వినిపించింది నూతన వ్యక్తి స్వరం "అదంత ఈజీగాదు మిస్టర్- విశ్వం దగ్గర లోడ్ చేసిన రెండు రివాల్వర్లు ఎప్పుడూ సిద్ధంగా ఉంటాయి- ప్రస్తుతం అతను మారు వేషంలో ఉన్నాడు. పెద్ద పెద్ద మీసాలు, విగ్గు ధరించాడు. వంచె కట్టుకున్నాడు."

"అరగంటలో మేము అక్కడుంటాం."

"కాని ఒక విషయం మీరు మర్చిపోకూడదు."

"ఏమిటది?"

"మన ఒప్పందం ప్రకారం మీరు ఎలాంటి పరిస్థితుల్లోనూ విశ్వాన్ని చంపగూడదు."

"అలానే"

"ప్రామిస్."

" " "ఎస్. ప్రామిస్- ఇంక వస్తాను."- అంటూ అగంతకుడు చకచక వెళ్లిపోయాడు.

క్షణకాలంపాటు విరిత మెదడు మొద్దుబారిపోయింది. హరిత లోపల కొస్తున్న నవ్వడిని పసిగట్టి రూములోపల కెళ్లింది. ఆమె మనస్సులో ఒక్కసారిగా అగ్ని పర్వతాలు చెలరేగాయి. విశ్వాన్ని అనుక్షణం కనిపెట్టుకు తిరిగే హరిత ఇలాంటి నమ్మక ద్రోహానికి పాల్పడ్డం ఆమెకు నమ్మశక్యంగాలేదు.

"ఏమి చేస్తున్నావ్ విరితా"- బయట నుంచి హరిత కంఠం వినిపించింది.

"స్నానం చేస్తున్నా"- బాత్రూమ్‌లోని షవర్ త్రిప్పుతూ సమాధానం చెప్పింది విరిత. ఆమె మనస్సు తోందరపడ సాగింది. షవర్ నుంచి జాలువారుతున్న నీళ్లు క్రిందపడి శబ్దం చేస్తున్నాయి.

"విశ్వాన్ని రక్షించే తీరాలి, దుండగులుగానీ, పోలీసులుగాని పార్కును చుట్టు ముట్టేలోగానే అతణ్ణి సురక్షితంగా వెలుపలకి తీసుకురావాలి."

విరత మరొక్కక్షణం గూడా వృధాచేయలేదు. శబ్దంగాకుండా పెనుక డోర్ నుంచి బయటపడింది. తాను విశ్వాన్ని ఎలా రక్షించగలుగుతున్నాడో ఆమెకు తెలియదు. కానీ విశ్వాన్ని రక్షించాలి. అతన్ని రక్షించి తీరాలి. ఇతరుల దృష్టి ప్రత్యేకించి తన మీద పడకుండా చడీవడిగా నడుస్తూ పార్క్‌కి వెళ్లే దారిలో ఎదురైన కుర్రాళ్లను అడుగుతూ గమ్యాన్ని చేరుకోసాగింది.

"హే భగవాన్!"

విశ్వాన్ని రక్షించు మౌన ప్రార్థన చేసింది విరిత. వాతావరణం ఆహ్లాదకరంగా వుంది. నల్లటి మబ్బులు ఆకాశాన్ని కమ్మేశాయి. సూర్యుడు మబ్బుల చాటున ఇరుక్కుపోయాడు వర్షం వచ్చే సూచనలు కనపడుతున్నాయి. కామ్రేడ్ విశ్వం భుజానికున్న సంచి తడిమి చూసుకొని నెమ్మదిగా నడుస్తున్నాడు. హరిత చెప్పిన విషయం అతడి మనసులో చిన్న తుఫాన్ రేపింది.

అతడు పరిసరాలను గమనించే స్థితిలో లేడు. నెమ్మదిగా నడుస్తూ ఆలోచించసాగాడు. స్వామి, అప్పారావులు కలిసి తనమీద కుట్రపన్నుతున్నారన్న విషయం అతడి మనసును కలిచివేస్తుంది. వుద్యమకారుల్లో చీలికను తెచ్చి తాను అడ్డు తొలగించి వుద్యమ నాయకత్వం చేపట్టాలని స్వామి పథకాలు వేస్తున్నట్లు నమ్మకంగా చెప్పింది హరిత. పార్క్ చేరుకోగానే వీళ్లిద్దరి కుట్రల గురించి తగిన రుజువులు, సాక్ష్యాలతో సహా బయట పెడతానని ఛాలెంజ్ చేసి మరీ చెప్పింది హరిత. విజానికి కామ్రేడ్ స్వామిని తనెంతో ఆదరంగా చూశాడు. శిక్షకు గురైన అతన్ని జైలు నుంచి రక్షించడానికి తన ప్రాణాలని సైతం లెక్క జేయకుండా అతన్ని కాపాడాడు. కామ్రేడ్ స్వామి ఇలాంటి ద్రోహానికి పాల్పడుతున్నాడని మరెవ్వరు చెప్పినా అతడు నమ్మివుండేవాడు కాదు. కానీ తాను ప్రత్యక్ష దైవంలా భావిస్తున్న హరిత స్వామిగా చెబుతుంటే అతడు విశ్వసించలేకుండా వుండలేకపోతున్నాడు.

కామ్రేడ్ స్వామి, కామ్రేడ్ అప్పారావులు, చేసిన కుట్ర గురించి వాళ్లిద్దరూ ఎవరితో మంతనాలు జరిపింది. వాళ్లు పంపిన జాబులు అన్నీ కామ్రేడ్ విజయ్ తీసుకొని వస్తున్నాడని చెప్పింది హరిత.

కామ్రేడ్ విజయ్ రాగానే నిజం ఎంతో అంతా లెవరో తెలిసి పోతుంది. ద్రోహులను కఠినంగా శిక్షించాలి. ఆలోచిస్తూ పార్క్‌ను సమీపించాడు.

(ఇంకా వుంది)

అపురూప కానుక

ఆంధ్రపత్రిక దినపత్రికలో మీరు ప్రచురిస్తున్న డైలీ సీరియల్ "సూపర్ ఉమన్" సీరియల్ మాకు బాగా నచ్చింది. సస్పెన్స్‌తో కూడిన ఈ సీరియల్‌లో ఊహకందని విధంగా మలుపు తిరుగుతుంది. ఈ సీరియల్ అద్భుత సృష్టి అని చెప్పవచ్చు. ఈ సీరియల్ ఆంధ్ర పత్రిక అభిమానులకు అపురూప కానుక. ఈ సీరియల్‌కు తగ్గటు బొమ్మలు వేస్తున్న వెంకట్‌కు ఈ సీరియల్ రచయిత అనంతవరం జనార్దన్‌కు, ప్రచురిస్తున్న ఆంధ్రపత్రిక దినపత్రికకు మా హృదయ పూర్వక ధన్యవాదాలు. అనంతవరం జనార్దన్‌గారితో ముఖాముఖి ఏర్పాటు చేయండి.

వెంగల శ్రీనివాస్,
ఎలిగేడ : గ్రామం,
కరీంనగర్ : జిల్లా.

ఒకదాన్నిమించి మరొకటి

"సూపర్ ఉమన్" సీరియల్ రియల్లీ సూపర్బ్. సీరియల్ చాలా బాగుంది. ఆంధ్రపత్రిక మొదటిగా ప్రచురించిన "కాలుతున్న వూలతోట" బాగుంది అనిపించింది. దాని తర్వాత "టాప్ స్టార్" దానికంటే బాగుంది అనిపించింది. తరువాత "కథానాయకి" సీరియల్ అంతముందు వాని కంటే బాగుందనిపించింది. ఇపుడు ఈ "సూపర్ ఉమన్" సీరియల్ వాటన్నింటికంటే బాగుందనిపిస్తోంది. మంచి సీరియల్స్ అందించే దినపత్రికలలో ఆంధ్రపత్రికదే అగ్రస్థానం. వెంకట్‌గారి చిత్రాలు ఈ సీరియల్‌కు క్రొత్త అందాన్ని చేరువుతున్న సన్నివేశాలు కళ్ళముందే ఉన్నట్లుగా ఉంటున్నాయి. ప్రారంభం నుండి ప్రతి రోజూ సస్పెన్స్‌తో పాఠకులను ఉర్రూతలూగిస్తున్న సూపర్ ఉమన్‌ను అందించిన ఆంధ్రపత్రికకు రచయితగారికి మా అభినందనలు.

ఎస్. సురేష్‌బాబు,
గాంధీనగర్, వడ్లమూడి.

(జనవరి 28 గిడుగు జయంతి)

స్మృతిపథం

పండిత కోటికే పిడుగు మన గిడుగు

ఇతర భాషల నుంచి తెలుగులోకి అనువదించబడిన సాహిత్యానికి కొదవ లేదు. దీనివల్ల తెలుగు సాహితి కొత్త వుంతలు తొక్కిందనటంలో సందేహమూ లేదు. కానీ తెలుగు రచనలలో దాగివున్న సొబగులను, విన్నూత్న భావ సంపత్తిని ఇతర భాషలలోకి తర్జుమా చేస్తున్న వైఖరి చాలా అరుదుగానే కనిపిస్తుందని చెప్పాలి. ఈ ప్రయత్నాన్ని శతాబ్దం క్రితం గిడుగు సీతాపతి చేపట్టారంటే ఆశ్చర్యాన్నే కలిగిస్తుంది. కవితోదయ చంద్రిక అనే పేరుతో తెలుగు ప్రబంధాలలోని పద్యాలను, పట్టాలను, చాటువులను, క్షేత్రయ్య పదాలను చక్కని శ్లోకాలుగానూ గేయంగానూ సంస్కృతీకరించి తెలుగు కవితా మాధుర్యాన్ని సంస్కృత పండితులకు కూడా పంచిపెట్టారు. ఈ దారిలోనే నేటి తెలుగు కవిత్వపు విలువలను ప్రపంచ భాషలోకి అనువదించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగించాలనుకోవటమే ఆయనకు మనం అర్పించే నిజమైన నివాళి కాగలుగుతుంది.

1885 జనవరి 28 వ భీమునిపట్నంలో జన్మించిన గిడుగు కాలుమోపని రంగమూ లేదు, దాని విమ్నో న్నతాల చవిచూచిన తీరు అంతే, పరిశోధనలు, పద ప్రయోగ పరిశీలనం, లిపి సవరణం, నిఘంటురచనలతో వారి జీవితాన్ని సాహితి క్షేత్రంగా తీర్చిదిద్దుకొన్నారు. గ్రీకు, లాటిన్, జర్మన్ పాశ్చాత్య భాషలతో పాటు శబరాది అనాది భాషలను ఆపోశనం పట్టారు. వీటిన్నింటి కన్నా వ్యవహార భాషా వాదాన్ని ప్రేరేపించారు. వ్యవహార భాషలోనే 'సరస్వత విలాసం' అనే శార్దూల మాలిక రచించారు. సవర భాషా పరిశ్రమను విశేషంగా కొనసాగించారు. పాద కృష్ణమూర్తి వాదానికి సమాధానంగా 'కొడ్డిమొర' అనే కలం పేరుతో - వ్రాసిన కవుల ప్రయోగాలలో చేరిన తీరును వివరించారు.

ఆయన ఎఫ్.ఎ. వరకు పర్లాకిమిడిలోనే పూర్తిచేసి మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో బి.ఏ. పూర్తిచేశారు. బి.ఏ.లో వేదం వెంకటరాయశాస్త్రి సాన్నిధ్యంలో అనేక అమూల్యమైన విషయాలను అవగాహనచేసుకోవటమే గాకుండా తెలుగు, సంస్కృత భాషలలో పట్టును సంపాదించారు. గిడుగు సీతాపతి ప్రతిభ అరవయేటనే వికసించిందని తెలుస్తోంది. వారి నాయనమ్మ

"చింతామణీ యను బ్రాహ్మడు
వంతానికి గోడమీద షట్‌మని వ్రాసెన్
అంతట వర్షము కురిసెను
కాంతామణీ కంటి మీద కాకర పూచెన్"

అని పద్యం చెప్పగా గిడుగు సీతాపతి తండ్రి ఆమెపై విసుక్కుంటూ 'తలా తోకా లేని పద్యాలేంటని చిరాకించుకోగా "అది కాదు నాన్న ! చింతామణీ అనే అతను గోడ మీద కాంతామణీ పటం గీస్తే, వర్షం కురిసి, ఆ బొమ్మ కన్ను తడిసింది. దానిలోని నీటి చుక్క ఒకటి కాకరపువ్వు అయ్యింది" అని సమర్థించారట'.

లాయరు కావాలనుకున్న గిడుగు ఉపాధ్యాయుడై తెలుగు భాషా సేవలో పాల్గొన్నారు. ఆంధ్రోద్యమంలో చేరి పర్లాకిమిడి రాజాను ఎదుర్కొన్నాడు- తెలుగు వారి తరపున 1933 లో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఎదుట వాదించటానికి లండన్ వెళ్లి, అక్కడ సర్‌జార్జి గ్రిమర్సన్ మొదలైన పలువురు విద్వాంసులను కలిసి అనేక విషయాలను తెలుసుకొన్నాడు. సర్ శామ్యుయల్ హోర్‌తో వాదించి ఆంధ్రోద్యమానికి మద్దతుగా చేపట్టిన పర్లాకిమిడి తాలూకాను ఒరిస్సాకు తరలించే ప్రయత్నాలు ఆపుచేయించడానికి అంగీకరింపచేశారు. కాని ఫలితం లేకపోయింది. ఆంధ్రులవన్నీ అరణ్యరోదనలయ్యాయి. కాని పట్టుదల వీడని గిడుగు మాత్రం పర్లాకిమిడి రాజా మీద దావా వేశాడు. అయినా ఆశించిన ఫలితం దక్కలేదు.

ఈ సమయంలో పలు ఆర్థిక బాధలను భరిస్తూనే సరంగ్ గ్రామంలో ఉంటూ క్రైస్తవ మిషనరీ వారి అభ్యర్థనతో సవర భాషలో బైబిలును అనువదించారు. గూడవల్లి రామబ్రహ్మం పరిచయంతో చిత్రసీమలోకి ప్రవేశించి ఆరేడు చిత్రాలలో నట జీవితాన్ని సాగించారు.

సవరలను గురించి, వారి సాహిత్యాన్ని గురించి తెలుగు, ఇంగ్లీషులలో ఆయన వ్రాసిన వ్యాసాలకు వాషింగ్‌టన్‌లోని ఇంటర్నేషనల్ అకాడెమీ వారు 'డాక్టర్ ఆఫ్ లెటర్స్' బిరుదు నిచ్చారు. 1948 లో తెలుగు భాషా సమితి ఏర్పడిన తరువాత ప్రారంభించిన విజ్ఞాన సర్వస్వంకు పది సంవత్సరాలుగా ప్రధాన సంపాదకులుగానూ, ఆ తరువాత రచనాలయానికి మూడు సంవత్సరాలపాటు డైరెక్టరుగా పనిచేసి అనేకమంది రచయితలకు మార్గదర్శకులైనారు. 1955 నుంచి ఆరేండ్లపాటు సెనేట్ సభ్యులుగా వ్యవహరించారు. కన్నడ విజ్ఞాన సర్వస్వం, హిందీ విశ్వకోశ్ సభ్యులుగానూ పని చేశారు. ప్రాచీన కవుల వ్యావహారిక ప్రయోగాల సర్వస్వ మనదగిన 'భారతి శతకం' రచించారు. దీనికి వేటూరి ప్రభాకరశాస్త్రి గొప్ప పీఠికను సమకూర్చారు. అలానే పిఠాపురం మహారాజా ప్రోత్సాహంతో సూర్యరాయాంధ్ర నిఘంటువు పునర్ముద్రణ, రత్నపాంచాలి నాటకాల అనువాదం చేశారు. ఆయన 1914 లో రచించిన 'హిస్టారికల్ టేల్స్' అనే గ్రంథం, ప్రపంచ సాహితీవేత్తల అభిమానాన్ని విశేషంగా సంపాదించుకుంది. తెలుగు సాహిత్య చరిత్రను కూడా సాహిత్య అకాడెమీ వారి ప్రోద్బలంతో ఇంగ్లీషులోకి అనువదించారు.

తెలుగు భాషకు, తెలుగు చరిత్రకు ఎన్నో విన్నూత్న భావాలను అందించి, తెలుగు వారి వెలుగు జిలుగులను ఇతర భాషా ప్రజలకు అందించిన అరుదైన సాహిత్య మహారథిగా గిడుగు వారు కీర్తింపబడ్డారు.

- ముత్యాల ప్రసాద్

ఫలించని కోరిక పాలకొండ సుగర్స్?

తెల్లవాడిని పారద్రోలడానికి నల్లవాడికి రెండు శతాబ్దాలు పడితే, నల్లవాడి పాయాంలో ప్రజలకు ఉపయోగపడే పరిశ్రమ గురించి ప్రజలు అర్థశతాబ్దానికి పైగా ఎదురుచూసినా, రాజకీయ నాయకుల స్వార్థప్రయోజనంవల్ల ఎండమావిలా కేవలం ఎన్నికల వివాదంలాగానే మిగిలిన దినచరిత్ర గలది పాలకొండ సుగర్ ఫ్యాక్టరీ.

1972 నుండి 1982 వరకు, ప్రస్తుతం పాలకొండలో ఇద్దరు శాసన సభ్యులు ఉన్నప్పటికీ, 1935 నుండి పాలకొండ ప్రాంత ప్రజల కోరిక అయిన పాలకొండ సుగర్స్ కలగానే మిగులుతుందా? అన్నది పాలకొండ డివిజన్ చెరకు రైతాంగం ఎన్నికలలో వాగ్దానాలు విడిచిన అధికార, ప్రతిపక్ష నాయకులను ప్రశ్నిస్తున్నది.

పూర్వచరిత్ర విషయానికి వస్తే కాంగ్రెస్ పాయాంలో వస్తే కాబినెట్ రాంక్ స్థాయి మంత్రిని, తెలుగు దేశం పాయాంలో ఇద్దరు మంత్రులను, ముగ్గురు మంత్రులను, ప్రభుత్వ విప్‌ను సహితం అందించిన శ్రీకాకుళం జిల్లా రాజకీయ నాయకుల అభివృద్ధికి తోడ్పడగలిగిందే గాని, వారినుండి జిల్లా పారిశ్రామిక అభివృద్ధిని మాత్రం పొందలేకపోయిందనటం అతిశయోక్తి కాదు. వనరులు ఉన్నప్పటికీ, వెనుకబడిన జిల్లాగా ప్రకటించబడినప్పటికీ, జిల్లాలో చెప్పుకోదగిన పరిశ్రమ ఒక్కటికూడా లేదంటే అది ఈ జిల్లా దుస్థితికి నిదర్శనంగా కనబడుతోంది. జిల్లాలోని రెవెన్యూ కేంద్రమై, మేజర్ పంచాయితీ అయిన పాలకొండ సహితం పాలకక్షక్ష అభ్యర్థులనే గెలిపించినప్పటికీ ఈ దురదృష్టంనకు దూరం కాలేకపోయింది.

సుమారు 50 సంవత్సరములకు పైగా పాలకొండ డివిజన్ రైతాంగం, ప్రజలు ఎదురుచూసి కళ్లు కాయలు కాచినా, పాలకొండలో స్థాపించదలబెట్టిన సుగర్ ఫ్యాక్టరీ వాగ్దానాల స్థాయిని దాటకపోవటం ప్రజలను మభ్య పెట్టగల రాజకీయ నాయకుల చతురతకు నిదర్శనం.

నాగావళి నది, మరికొన్ని వాగులు ఈ ప్రాంతాన్ని ఆనుకొని ప్రవహించడం వలన శ్రీకాకుళం జిల్లాలోని పాలకొండ డివిజన్‌కు చెందిన రైతాంగం చెరుకును విస్తారంగా పండించటం జరుగుతున్నది. అత్యధికంగా చెరుకు పండిస్తున్న రైతులు సమీపంలో సుగర్ ఫ్యాక్టరీ లేక ఎదుర్కొంటున్న ఇబ్బందులకు చలించిపోయిన బొబ్బిలి రాజావారు 1935 వ సంవత్సరంలో పాలకొండకు సుగర్ ఫ్యాక్టరీ అందించడానికి ముందడుగు వేశారు. ఆ కాలంలో జరిగిన కొన్ని రాజకీయ పరిణామాల దృష్ట్యా బొబ్బిలి రాజావారు తన స్వస్థలమైన సీతానగరంలో దానిని స్థాపించటం జరిగింది. మొదటిసారిగా పాలకొండ పరిసర ప్రాంత రైతాంగం ఈ విషయంలో నిరాశ చెందటం జరిగింది.

1955 వ సంవత్సరంలో మరలా సుగర్ ఫ్యాక్టరీ ప్రయత్నాలు ముమ్మరంగా జరగటం, జిల్లాలోని కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు జరిపిన ప్రయత్నం వలన, స్థానిక నాయకులు మిన్నకుండటం వలన పాలకొండను రెండవసారి అదృష్టదేవత చిన్నచూపు చూడటం జరిగింది. ఫలితంగా ఇక్కడ స్థాపించవలసిన సుగర్ ఫ్యాక్టరీ ఆముదాలవలసకు తరలిపోవటం జరిగింది.

శ్రీ జరగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాటి (నేటి) ఆముదాలవలస శాసనసభ్యులు శ్రీ పైడి శ్రీరామమూర్తి పాలకొండ కోఆపరేటివ్ సుగర్స్ లిమిటెడ్ కొరకు అప్లికేషన్ పెట్టడం జరిగింది. ఈ సుగర్ ఫ్యాక్టరీ నిర్మాణ వ్యయం సుమారు 12 కోట్ల రూపాయలని అంచనా వేయటం జరిగింది. నిర్మాణ వ్యయంలోని 10 శాతం అనగా 1 కోటి 20 లక్షల రూపాయలు సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఇవ్వటానికి నాటి సెంట్రల్ కో- ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ గొర్లె శ్రీరాములునాయుడు అంగీకరించారు. బాంకు ఇవ్వడానికి అంగీకరించిన డబ్బులోని 10 శాతం అనగా 12 లక్షల రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేయవలసిందిగా కోనసీమీదట జిల్లా కలెక్టర్‌వారి అధ్యక్షతన చెరుకు ఉత్పత్తిదారులు మెంబర్లుగా చేరి షేరు ఒకటికి 300 రూపాయలు చొప్పున ప్రతి రైతు కనీసం రెండు షేర్లకు 6 వందల రూపాయలు చెల్లించవలసి ఉన్నదనియు, అందుకు అరవై రూపాయలు చొప్పున డిపాజిట్ చేసి, మిగతా 540 రూపాయలు సహకార బ్యాంకు రుణము ఇచ్చుటకు అంగీకరించినదనియూ, స్థానిక రైతుల వద్దనుండి వాటాధనంగా 8 లక్షల 45 వేల 250 రూపాయలు కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు, పాలకొండ బ్రాంచిలో డిపాజిట్ చేసారు. ఈ విషయంలో నాటి (నేటి) ఆముదాలవలస శాసనసభ్యుడు శ్రీ పైడి శ్రీరామమూర్తి, మాజీ మంత్రి శ్రీ గొర్లె శ్రీరాములునాయుడులతో పాటు నాటి శ్రీకాకుళం కలెక్టరు శ్రీ గిర్గిలాని కృష్ణ ప్రశంసించదగినది. అయితే దురదృష్టవశాత్తు శ్రీ గిర్గిలానికి బదిలీ కావటంతో సుగర్ ఫ్యాక్టరీకి దుర్దశ పట్టింది.

ఇంతలో కాంగ్రెస్ పార్టీ పాలన అంతరించి, తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావటంతో కార్యరూపం నుండి వాగ్దాన రూపంకు మారింది.

1982 వ సంవత్సరంలో తెలుగు దేశం పార్టీ అవతరణ, 1983 ఎన్నికల సందర్భంగా తెలుగుదేశంపార్టీ అధినేత శ్రీ నందమూరి తారకరామారావు పాలకొండ, పాలకొండ పరిసర ప్రాంతాలలో జరిగిన పలు బహిరంగ సభలలో ప్రసంగిస్తూ, "తమ పార్టీ అధికారంలోకి వస్తే, పాలకొండలో సుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేయటం, ఆ ఎన్నికలలో స్థానిక శాసనసభ్యుడుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా శ్రీ గోనిపాటి శ్యామారావు ఎన్నికకావడం, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ శ్రీ ఎన్. టి. రామారావు ముఖ్యమంత్రిగా అధికారాన్ని చేపట్టడం జరిగింది. శ్రీ గోనిపాటి శ్యామారావు శాసనసభ్యుడిగా ఎన్నికయిన తదనంతరం తమ నాయకుని వాగ్దానం మేరకు సుగర్ ఫ్యాక్టరీ గురించి కృషిచేయటం జరిగింది. శ్రీ శ్యామారావు మరికొంతమంది నాయకులతో కలిసి పాలకొండ సుగర్ ఫ్యాక్టరీ గురించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును అడుగగా, శ్రీ రామారావు వారిని డైరెక్టర్స్ ఫర్ సుగర్స్ వద్దకు పంపించటం జరిగింది. డైరెక్టర్ ఫర్ సుగర్స్‌ను వారు సంప్రదించగా "రాష్ట్రంలోనున్న 18 కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీలలో 12 ఫ్యాక్టరీలు నష్టాలతో నడుస్తున్నందువలన ప్రస్తుతం కొత్త ఫ్యాక్టరీకి అనుమతినివ్వటం జరగదని, కావాలంటే ఆముదాలవలస సుగర్ ఫ్యాక్టరీని అప్‌గ్రేడ్ చేసుకోవడానికి ప్రయత్నించమ"ని సలహా ఇవ్వటం, ఈ సంఘటనతో నిరాశ చెందిన శ్రీ శ్యామారావు సుగర్ ఫ్యాక్టరీ విషయం విడిచిపెట్టి పాలకొండకు డిగ్రీ కాలేజి, ఫైర్ స్టేషన్ గురించి ప్రయత్నించి, వాటిని సాధించటం జరిగింది. 1984 వ సంవత్సరం జూన్ నెలకు రైతులవద్ద నుండి వసూలు చేసిన షేర్‌కాపిటల్ వడ్డీతో సహా తొమ్మిది లక్షల ఏడువేల ఇరువది రెండు రూపాయలు బ్యాంకులో ఉన్నదన్న విషయం గమనార్హం.

1984 సంవత్సరంలో జరిగిన రాజకీయ పరిణామాల దృష్ట్యా 1985 వ సంవత్సరం మార్చి నెలలో ఎన్నికలు జరగటం, ఈ ఎన్నికల సందర్భంగా పర్యటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ రామారావు మరొకసారి సుగర్ ఫ్యాక్టరీ గురించి వాగ్దానం చేయటం జరిగింది.

1985 మార్చిలో జరిగిన ఎన్నికలలో స్థానిక శాసనసభ్యుడుగా తెలుగు దేశం అభ్యర్థి శ్రీ టి. భద్రయ్య, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టి గెలవటం జరిగింది. పాలకొండ సుగర్ ఫ్యాక్టరీ ప్రతిపాదనలు వచ్చినప్పటినుండి పాలకొండ శాసనసభ్యులుగా అధికార పార్టీ సభ్యులే గెలవటం జరుగుతుందన్నది గమనార్హం.

ఈ సుగర్ ఫ్యాక్టరీ గురించి రాష్ట్ర ప్రభుత్వం ఒక మేనేజింగ్ డైరెక్టరును నియమించి, వారికి జీతభత్యాలను రైతులనుండి వసూలు చేసిన బ్యాంకులో డిపాజిట్ చేసిన వాటా ధనంపై వచ్చిన వడ్డీనుండి చెల్లించటం జరిగింది. ప్రస్తుతం ఆ మేనేజింగ్ డైరెక్టర్ లేకపోయినా, ఆయనపై చెప్పించిన రైతుల ధనం మటుకు వృధావ్యయమే ననటంలో సందేహం లేదు.

1987 వ సంవత్సరంలో వాటి వాణిజ్యశాఖామంత్రి శ్రీ కిమిడి కళా వెంకట్రావు కేంద్ర ప్రభుత్వం నుండి లెటర్ ఆఫ్ ఇంటెంట్ వచ్చిందని ప్రకటించి రైతులవద్దనుండి షేర్‌కాపిటల్ క్రింద మరొక ఆరు లక్షల రూపాయలు వసూలు చేయటం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వంచే ఉన్నతాధికారులతో నియమించబడిన టెక్నికల్ కమిటీ ఈ ప్రాంతంలో పర్యటించి అట్టాలి, సిరికొండ ప్రాంతాలు సుగర్ ఫ్యాక్టరీకి అనుకూలమైన ప్రాంతాలుగా ప్రభుత్వంనకు టెక్నికల్ రిపోర్టు సమర్పించటం జరిగింది.

టెక్నికల్ కమిటీ రెండవసారి పర్యటించి, ముందు నిర్ణయించిన అట్టాలి, సిరికొండ ప్రాంతాలు కాక, శ్రీ కళా వెంకట్రావు స్వస్థలమైన రేగిడి సమీపంలోని సంకిలి ప్రాంతంలో సుగర్ ఫ్యాక్టరీ నిర్మాణంకు అనుకూలమైన స్థలంగా ఎంపిక చేయటం పాలకొండ ప్రాంత ప్రజల ఆగ్రహానికి గురి అయింది. పార్టీ ప్రమేయం లేకుండా రాజకీయ నాయకులు, కార్మిక సంఘాలు, ప్రజలు "ఐక్య కార్యాచరణ కమిటీ" పేరుతో ఒక కమిటీగా ఏర్పడి తమ నిరసన వ్యక్తం చేయటం, శాంతియుతంగా తెలియజేసిన ఈ నిరసనను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవటం, దీనితో పాలకొండలోనే సుగర్ ఫ్యాక్టరీ ఏర్పరచాలని ఐక్యకార్యాచరణ కమిటీ నాయకత్వంలో శ్రీ కురిటి పాపినాయుడు ఆమరణ నిరాహారదీక్ష చేయటం జరిగింది.

ఇదే సమయంలో నాటి శాసన సభ్యుడు శ్రీ భద్రయ్య పాలకొండ, సంకిలిలో ఎక్కడ ఫ్యాక్టరీ నిర్మించినా తేడా ఉండదని, తన వ్యక్తిగతాభిప్రాయం వ్యక్తం చేయటంతో, శ్రీ భద్రయ్య ఇంటిపైకి కొందరు దాడి జరపటం, ఈ సందర్భంగా పాలకొండ, పాలకొండ పరిసర ప్రాంతాలలో శాంతిభద్రతల సమస్యగా మారింది. నాడు విద్యార్థులపైనా, యువజన సంఘాల నాయకులపైనా, మరికొందరు నాయకులపైనా పోలీసులు కేసులు పెట్టడం జరిగింది. ఆ కేసుల విషయమై నేటికీ కోర్టుల చుట్టూ వారు తిరుగుతున్నారు కూడా. నాటి గొడవలకి సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ రాధాకృష్ణ బలికావటం జరిగింది. ఆయనకు ఇక్కడనుండి బదిలీ జరిగింది. వ్రతం చెడ్డా ఫలం దక్కలేదన్నట్లు ప్రాంతీయతత్వం రేకెత్తటం వలన గొడవలు, కేసులు, నాయకుల మధ్య వైషమ్యాలు మిగిలాయి కాని ఫ్యాక్టరీ మటుకు రాలేదు.

ఈ సందర్భంగా ప్రజలకు కొన్ని నిజాలు రాజకీయ నాయకులు తెలియజేయలేదని ప్రజలు ఆ సమయంలో భావించారు కూడా. కారణం చెరుకు ఫ్యాక్టరీకి అవసరమైన చెరుకులో అరవైశాతం పైగా పండిస్తున్న గోపాలపురం, మంగళాపురం, చినమంగళాపురం, యరకరాయపురం, దేవుదల, వుర్లి, రేగిడి, ఆముదాలవలస, సంకిలి, అన్నవరం ప్రాంతాలు సాంకేతిక నివుణులు ఎంపిక చేశారని చెప్పబడుచున్న సంకిలికి అయిదు కిలోమీటర్ల పరిధిలోనివే. ఫ్యాక్టరీ నిబంధనల ప్రకారం చెరుకు రైతులకు 5 కిలోమీటర్ల లోపువారికి లారీలో చెరుకు పంట తెచ్చే సౌకర్యం లేదని, రోజుకు 200, 300 టన్నుల చెరుకు ఫ్యాక్టరీకి పంపించే రైతు లారీలో కాక, ఎద్దులబండిమీద తేవలసి ఉంటుందని, ఎద్దుల బండిలో టన్నుకు మించి చెరుకు తేవటం కష్టం కా

ఒరులేయవి యొనరించిన నతవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము సమస్త ధర్మవథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

శివలింకశంభుప్రసాద్
సంపాదకులు: 1938-1972

విద్రోహుల ఏరివేత

జమ్ము-కాశ్మీర్ గవర్నర్‌గా శ్రీ జగ్‌మోహన్ పాలనా బాధ్యతలు చేపట్టిన తోడనే కాశ్మీర్ లోయ రక్తసిక్తం కావడం ఆరు వదులకు పైగా తలలు నేలకు ఒరగడం దేశ ప్రజలను ఆందోళనకు గురి చేసింది. అయితే ఇది ఊహించని పరిణామమేమీ కాదు.

కాశ్మీర్ లోయలోని టెర్రరిస్టు స్థావరాలపై ప్రభుత్వం తొలి సారిగా పెద్ద ఎత్తున దాడులు, సోదాలు జరిపింది. రెండు మూడు సంవత్సరాలుగా అక్కడ బలపడిన శక్తులపై ఒక్కసారిగా బలమైన ప్రతి చర్య ఆరంభమయింది. పుట్టలోని పాములకు పొగ పెట్టినప్పుడు సహజంగానే అవి బయటపడి కాటువేయడానికి ప్రయత్నిస్తాయి. ఇక్కడ విద్రోహ సర్పాలు కూడా ప్రభుత్వ బలగాలతో వీధి పోరాటాలకు తలపడి రక్తపాతానికి కారణమయ్యాయి. కాశ్మీర్ లోయ గత కొంత కాలంగా దేశవిద్రోహులకు పాకిస్తానీ అనుకూల ముష్కరులకు ఆట పట్టు అయింది. వారి ప్రతికార ఘాతుకాలకు భయపడి వారి ఆజ్ఞలను శిరసావహించడం తప్ప గత్యంతరంలేని పరిస్థితులలో పడిపోయింది. అంతేగాని, కాశ్మీర్ ప్రజలు ప్రాదయపూర్వకంగా విద్రోహులకు మద్దతు పలుకుతున్నారని నమ్మడానికి వీలులేదు. ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకోకపోవడం, టెర్రరిస్టుల పీచమణచకపోవడమే అందుకు కారణం. అందుచేతనే కాశ్మీర్ లోయ భయం గుప్పిట్లో చిక్కుకొన్నది. టెర్రరిస్టుల ఇష్టారాజ్యమైపోయింది. ఈ దుస్థితిని తొలగించడానికి జగ్‌మోహన్ బలగాలు కఠినంగా వ్యవహరించవలసి వచ్చింది. కాశ్మీర్ లోయను విద్రోహుల ఇష్టా విలాసానికి విడిచిపెట్టి విదేశాలలో విహరయాత్రలు చిత్తగించిన మాజీ ముఖ్యమంత్రి ఫారూఖ్ అబ్దుల్లా ఇప్పుడు అక్కడ సంభవించిన రక్తపాతం పట్ల ఆందోళన వ్యక్తం చేయడం విడ్డూరంగా ఉంది. విద్రోహ టెర్రరిస్టులకు ఎర్రతివాచీ పరిచి స్వాగత తోరణాలు కట్టిన మరో మాజీ ముఖ్యమంత్రి శ్రీ జి.ఎమ్.షా కాశ్మీర్‌లో ఐక్యరాజ్యసమితి జోక్యాన్ని కోరడం మరింత విస్మయకరంగా ఉన్నది. అతిసున్నితమైన సరిహద్దులో ఉన్న జమ్ము-కాశ్మీర్‌లో విదేశీ బంట్లు, విద్రోహ జట్లు విశృంఖల విహారం చేసి అక్కడ జనజీవనాన్ని తమ గుప్పిట్లో బందీ చేసిన దశలో అన్ని పార్టీలకు, అన్ని వర్గాలకు చెందిన వారంతా కలిసి ఆ విద్రోహకాండను అంతమొందించడానికి కలిసికట్టుగా కృషి చేయవలసిందిపోయి ప్రభుత్వంపై తలా ఒకరాయి వేయడం బాధాకరమైన అంశం.

కాశ్మీర్‌లోయలో అన్ని జీవన రంగాలను టెర్రరిస్టులు అదుపు చేస్తున్నారు. మద్యం దుకాణాలను మూతవేయించారు. భారతీయ సినిమాల ప్రదర్శనకు స్వస్తి చెప్పించారు. జాతీయం చేసిన బ్యాంకులలో ప్రజల డిపాజిట్లను బలవంతంగా ఉపసంహరింపజేశారు. లోయలో విద్రోహుల పాలనే నడుస్తున్నదనడానికి ఇంతకంటె నిదర్శనాలు ఏమి కావాలి!! కాశ్మీర్ లోయ పేరుకే భారత భూభాగంగా ఉన్నదని వాస్తవంలో అది పాకిస్తానీ అనుకూల శక్తుల పాదాక్రాంతమై ఉన్నదని నమ్మడానికి ఇంతకుమించిన సంకేతాలేమి కావాలి! అందుకే జగ్‌మోహన్ అధికార పగ్గాలు చేబూనడంతోనే తీసుకొన్న అణచివేత చర్యలు ముమ్మాటికీ అర్హం చేసుకోదగినవి. కాశ్మీర్ లోయలో చట్టబద్ధ జనజీవనం పునరుద్ధరణ కావాలంటే అక్కడి ప్రజలు నిర్భీతిగా స్వేచ్ఛగా మనగలగాలంటే టెర్రరిస్టుల కంటె ప్రభుత్వ బలగాలదే పైచేయి అని నిరూపించవలసి ఉన్నది. అందుకు పోలీసులు, భద్రతాదళాలు ఈపాటి కాఠిన్యతను ప్రదర్శించడం అవసరమే. అయితే విద్రోహ ముఠాల ఏరివేత వేరు మీద అమాయకుల ప్రాణాలను బలితీసుకొనే దుస్థితి తల ఎత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

జగ్‌మోహన్ నియామకం పట్ల వామపక్షాలు వెలిబుచ్చిన అభ్యంతరం ప్రజాస్వామ్య ధర్మబద్ధంగానే ఉన్నది. కాని పిడికిలికి, బియ్యానికి ఒకే మంత్రం పనికిరాదు. దేశంలోని మిగతా రాష్ట్రాల పరిస్థితి వేరు. జమ్ము-కాశ్మీర్ పరిస్థితి వేరు.

జగ్‌మోహన్ పాలన ఇదేవిధంగా కేవలం దమనకాండతో, అణచివేత చర్యలతో కొనసాగితే దానివల్ల తీవ్రమైన దుష్ఫలితాలు తప్పవు. విద్రోహ శక్తులను ప్రజల నుంచి వేరు చేయడానికి ఒకవైపు పోలీసు, భద్రతా దళాలను సమర్థవంతంగా వినియోగించడం ఎంత అవసరమో, ఇంకొక వంక కాశ్మీర్‌లోయలోని ప్రజలను జాతీయ ప్రధాన జీవన వాహినిలోకి తీసుకువచ్చే పాలనా సంబంధమైన విజ్ఞతాయుతమైన చర్యలూ అంతే అవసరం.

కాశ్మీర్‌లో నిరుద్యోగ యువతరానికి ఉపాధి కల్పించడానికి సరిహద్దు భద్రతా దళాలలోకి పెద్ద ఎత్తున రిక్రూట్‌మెంట్ జరపనున్నట్టు జగ్‌మోహన్ బుధవారంనాడు చేసిన ప్రకటన హర్షించదగినది. ఈ చర్యవల్ల వేలాది మంది యువకులకు ఉపాధి లభిస్తుంది. నిరుద్యోగం కోరల్లో చిక్కుకొని వేర్పాటు వాదుల ఉచ్చుల్లోకి జారిపోతున్న యువతరాన్ని రుజుమార్గంలో నడిపించడానికి ఈ చర్య తోడ్పడుతుంది. ఇలాంటి మరిన్నెక్కు చర్యలను తీసుకొంటూ కాశ్మీర్‌లోని వివిధ వర్గాల ప్రజలతో, మత నాయకులతో సత్సంబంధాలు పెంచుకొంటూ అక్కడ శాంతిని నెలకొల్పి, దేశభక్తిని ఉద్దీపితం చేయవలసి ఉంది. ఈ కృషిలో జగ్‌మోహన్‌కు, కేంద్రంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి దేశంలోని అన్ని రాజకీయ పక్షాల సహకారం అండదండలు లభించాలి. కాశ్మీర్ మీద కన్నువేసి కొంగ జపం చేస్తూ విద్రోహులకు మద్దతు ఇస్తున్న పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కాశ్మీర్‌పై పగటి కలలుకనవద్దని కేంద్ర ప్రభుత్వం సకాలంలోనే హెచ్చరించింది. ఇటువంటి హెచ్చరికలతోను, దౌత్యపరమైన విజ్ఞప్తులతోను సరిపుచ్చక సరిహద్దులలో నిఘాను పెంచి అప్రమత్తంగా వ్యవహరించవలసి ఉంది.

విధాన పరిషత్ పునర్జన్మ

విధాన పరిషత్‌కు పునర్జన్మను ప్రసాదించేందుకు రాష్ట్ర శాసనసభ ఆమోదాన్ని పొంది ముఖ్యమంత్రి డాక్టర్ ఎం.చెన్నారెడ్డి రాజకీయంగా తొలి విజయం సాధించారు. వాస్తవానికి కౌన్సిల్ పునర్జన్మ అనేది కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఉన్న అంశం అయినప్పటికీ అది ఆచరణలో సాధ్యం కాదు అని అందరు అనుకొనే పరిస్థితుల్లో మూడింట రెండువంతులకుపైగా మెజారిటీతో పునరుద్ధరణ తీర్మానాన్ని శాసనసభ ఆమోదించింది. తీర్మానం ఆమోదానికి 184 ఓట్లు అవసరంకాగా కాంగ్రెస్ పార్టీకి సభలో ఉన్న బలం 180 మాత్రమే. అందువల్లనే మొట్టమొదటి పది మంది ఇండిపెండెంట్ల మద్దతును పొందేందుకు ప్రయత్నాలు చేసి అధికార పార్టీ విజయం సాధించింది. ప్రభుత్వానికి తామిచ్చే, మద్దతుకు ప్రతిఫలంగా తమ నియోజకవర్గంలో ఎటువంటి వివక్షత లేకుండా కాంగ్రెస్ పార్టీ సభ్యులకు ఇచ్చేవిధంగా ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ఇండిపెండెంట్లు షరతు పెట్టారు. అయితే విధాన పరిషత్‌ను తిరిగి ప్రారంభించే విషయంలో కొందరు కాంగ్రెస్ నాయకులలో అభిప్రాయభేదాలు వున్నందువల్ల తీర్మానం గండం గడిచి, గట్టెక్కే విషయంలో అనుమానాలు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో మరింత అదనపు మద్దతు కోసం అధికార పార్టీ నాయకులు కృషి చేసి మజ్లిస్, బి.జె.పి. తోడ్పాటును కూడా పొందారు. ఓటింగ్ రోజున సభకు మొత్తం 275 మంది హాజరుకాగా అందులో 195 మంది తీర్మానానికి అనుకూలంగాను 80 వ్యతిరేకంగాను ఓటు వేశారు. అనుకూలంగా 195 మంది ఓటు చేయడంతో మూడింట రెండు వంతులకు పైగా మెజారిటీ లభించినట్లయింది. ఈ ఓటింగ్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని అధికార పార్టీ సభ్యులకు విప్ జారీ చేసినప్పటికీ నలుగురు సభ్యులు గైరుహాజరు కావడం విశేషం. అయితే తీర్మానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు కూడా ఐదుమంది గైర్హాజరు కావడం మరో విశేషం. దీనిని బట్టి తీర్మానాన్ని ఎదుర్కొనే విషయంలో తెలుగుదేశం గట్టి పట్టుదల లేదని అనుకొనేందుకు ఆస్కారంకలిగింది. అయితే ఓటింగ్ విషయంలో ఆ పార్టీ తన పెద్దలకు విప్ కూడా జారీ చేయలేదు. బహుశా బి.జె.పి., మజ్లిస్ అనూకూలంగా ఓటు చేయడానికి నిర్ణయించుకోవడం ఇందుకు ఒక కారణం కావచ్చు. దీనికి తోడు జనతాదళ్‌కు ఉన్న ఒకే ఒక సభ్యుడైన శ్రీ సి. నర్సిరెడ్డి ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. వెరసి కౌన్సిల్ పునరుద్ధరణ సమస్య తెలుగుదేశంలోని మిత్రపక్షాల మధ్య పెద్ద దూమారాన్ని లేవదీసింది.

అధికార పార్టీకి మజ్లిస్ మద్దతు ఇచ్చే విషయంలో ఎవరికి పెద్దగా అనుమానాలు లేవు కాని తెలుగుదేశానికి మార్క్సిస్టు పార్టీ మాదిరిగా అతి గట్టి మిత్రపక్షమైన బి.జె.పి. తీర్మానాన్ని బాహాటంగా సమర్థించటం రాజకీయ పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది. అయితే కౌన్సిల్ రద్దును

హుస్సేన్‌సాగర్ తీరం

బి.జె.పి. మొదటి నుంచి వ్యతిరేకిస్తున్నప్పటికీ ఓటింగ్‌లో పాల్గొనకుండా జనతాదళ్ మాదిరిగా గైర్హాజరవుతుందని భావించారు. అయితే అందరి అంచనాలకు విరుద్ధంగా బి.జె.పి. సభ్యులు ఓటు వేశారు. ఓటింగ్‌కు కొంత ముందుగా బి.జె.పి. సభ్యుడు శ్రీ బద్దంబాల్ రెడ్డి సభలో కనిపించకుండా పోయేసరికి బి.జె.పి. నాయకుడు శ్రీ విద్యాసాగరరావు కంగారుపడ్డారు. మద్దతిస్తామని అధికార పార్టీకి వాగ్దానం చేసి ఈ విధంగా చేస్తే ప్రతిష్ఠపోతుందని ఆయన శాసనసభ ఆవరణ అంతా తిరిగి శ్రీ బాల్‌రెడ్డిని వెతికిపట్టుకున్నారు. కేంద్రంలో జాతీయ ఫ్రంట్ ప్రభుత్వంలో ప్రధాన భాగస్వామియైన జనతాదళ్, దానికి ప్రధాన మద్దతుదారైన బి.జె.పి. ఈ తీర్మాన విషయంలో తెలుగుదేశాన్ని ఏకాకిగా చేశాయి. కేవలం వామపక్ష పార్టీల సభ్యులు మాత్రమే వ్యతిరేకిస్తూ ఓటు చేశారు. కాంగ్రెస్ పెడుతున్న ఈ తీర్మానాన్ని సమర్థించకూడదని బి.జె.పి. జాతీయస్థాయి, రాష్ట్ర స్థాయి నాయకులతో కేంద్ర సమాచార ప్రసార శాఖల మంత్రి శ్రీ పి. ఉపేంద్ర చివరివరకు నడిపిన దౌత్యం పూర్తిగా విఫలమయింది.

తీర్మానం ఆమోదం సంగతి ఇలా ఉంటే దానిపై సభలో జరిగిన చర్చ ఉదంతం కూడా మరింత ఆసక్తికరంగా ఉంది. కౌన్సిల్‌ను పునరుద్ధరణకు తెలుగుదేశం పార్టీ తరఫున ఉభయ కమ్యూనిస్టు పార్టీల తరఫున లేవదీసిన అభ్యంతరాలకు సమాధానమివ్వడంలో ఆర్థిక మంత్రి శ్రీ కె.రోశయ్య కనబరిచిన ప్రతిభ, సమయస్ఫూర్తి రాజకీయ వర్గాల వారి ప్రశంసలకు పాత్రమైంది. కౌన్సిల్ పునరుద్ధరణలో గల ఔచిత్యానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ వైఖరిని ఆయన జయప్రదంగా చెప్పుకోగలిగారు. కౌన్సిల్‌తో రాజకీయ జీవితం ఆరంభించి ఆ వేదిక మీద ఆరితేరిన దిట్టగా పేరుపొందిన శ్రీ రోశయ్యకు అందుకే డాక్టర్ చెన్నారెడ్డి కౌన్సిల్ పునర్జన్మకు తొలి ఘట్టంలో సారథ్యం వహించే బాధ్యతను ఆయనకు అప్పగించి ఉంటారని భావించవచ్చు.

అయితే ఇతంటితో అయిపోలేదు. తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదించడమనే ప్రధాన ఘట్టం మిగిలి వుంది. శ్రీ రామారావు ఎదేళ్ళ క్రిందట కౌన్సిల్ రద్దుకు తీర్మానం చేసి పంపినప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆమోదించబోదని అందరూ భావించారు. ఒక సంవత్సరం పాటు తీర్మానం కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉండిపోయింది. పార్లమెంటులో డెబ్బై మందివరకు ఉన్న తెలుగుదేశం దాని మిత్రపక్షాల సభ్యులు రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఆ తీర్మానం ఆమోదించే విషయంలో కేంద్రం మీద అనేకసార్లు వత్తిడి తేవడం జరిగింది. చివరకు రెండవసారి కూడా తీర్మానం చేయడంతో తప్పనిసరి పరిస్థితుల్లో కేంద్రం ఆమోదించి కౌన్సిల్‌ను రద్దు చేసింది. మారిన పరిస్థితుల దృష్ట్యా జాతీయ ఫ్రంట్ ప్రభుత్వం పునరుద్ధరణ తీర్మానాన్ని ఆమోదించవచ్చునని భావిస్తున్నారు. డి.ఎం.కె. అధికారంలో ఉన్న తమిళనాడులో కూడా కౌన్సిల్ పునరుద్ధరణ తీర్మానాన్ని చేసి పంపటంతో ఆంధ్రప్రదేశ్ తీర్మానానికి ఆటంకాలు ఉండవని అనుకుంటున్నారు.

గతంలో మాదిరిగా ఓడిపోయిన వారి పునరావాసానికి కాకుండా, మేధావి వర్గాల వారి సముచిత ప్రాతినిధ్యానికి కౌన్సిల్‌ను కాంగ్రెస్ ఇప్పుడైనా ఉపయోగిస్తుందో లేదో వేచిచూడవలసిందే.

-కె. వేణుగోపాల్,
హైదరాబాద్.

అల్లికలో అగ్ర గణ్యురాలు

చేతితో అతివేగంగా అల్లికలు అల్లడంలో అగ్రస్థానం ఇంగ్లండ్‌కు చెందిన గ్వెన్‌మాథ్యూమాన్‌కు దక్కుతుంది. లీడ్స్‌లో జరిగిన ఒక పోటీలో ఈమె నిమిషానికి నూట పదకొండు అల్లికలు అల్లి రికార్డు స్థాపించింది. ఎలక్ట్రానికి మిషన్ మాది కదిలినంత వేగంతో కదులుతాయి ఈమె చేతులు. ప్రపంచంలో వున్న ఒకే ఒక అల్లికల ప్రొఫెసర్ (ఈయన జపాన్ దేశస్తుడు) ఈ సంఘటనను చిత్రికరించారు.

సముద్రంలో స్విమ్మింగ్

సముద్రంలో ఎక్కువ దూరం ఈదిన ఘనత అమెరికాకు చెందిన వాల్టర్ పొయెనిక్‌కు దక్కుతుంది. ఈయన క్యూబాలోని హవానా దగ్గర మొదలుపెట్టి అమెరికాలో ఫ్లోరిడా వద్ద డన్‌కీ వరకు వున్న 208 కిలోమీటర్ల సముద్ర దూరాన్ని ఈదారు. ఇంత దూరం ఈదడానికి ఆయనకు ముప్పైనాలుగు గంటలు పదిహేను నిమిషాలు పట్టిందట.

ఇది విన్న ఒక కలియుగ కుచేలుడు పది మందిపిల్లలతో వంపారా. ఈదుతున్నాను. అటువంటి నాకు సముద్రాన్ని ఈదటం ఓ లెక్కా. నేను అంతకంటే ఎక్కువ దూరం ఈదగలనని తేల్చేశాడట!

వయోజనవిద్య ఆవశ్యకత

ప్రజాస్వామ్యం చక్కగా పనిచేయాలంటే పౌరులు విద్యావంతులై ఉండాలి. 1981 జనాభా లెక్కల ప్రకారం, మనదేశంలో విద్యావంతుల శాతం 36.17 మాత్రమే. కాగా యువజనుల్లో అంటే 15-45 మధ్య వయసువారిలో 2కోట్ల 50 లక్షల కంటె ఎక్కువ నిరక్షరాస్యులున్నారు. నిరక్షరాస్యతా నిర్మూలనకు శక్తివంతమైన తక్షణ చర్యలు తీసుకోనట్లయితే ప్రజాస్వామ్యం అన్ని రంగాల్లా నష్టపోవడానికి గురికావాల్సి వస్తుంది.

ప్రజాస్వామ్యం మనుగడకు ప్రభుత్వ, సమాజ కార్యకలాపాల్లో ప్రజల బాధ్యతాయుతమైన చురుకైన పాత్ర అవసరమైంది.

నిరక్షరాస్యతా దుష్ఫలితాలను చర్చించి కొఠారి కమిషన్ (1964-66) వయోజన విద్య అవశ్యకతను గట్టిగా ఉద్ఘాటించింది. ఈ కమిషన్ మాటలలోనే నిరక్షరాస్యత అనేది ఆర్థిక సాంఘికాభివృద్ధిని స్థంభింపజేస్తుంది. ఆర్థికాభివృద్ధికీ, జనాభా అదుపుదల, జాతీయ సమైక్యతకూ, జాతీయ భద్రత, ఆరోగ్యాభివృద్ధికి వయోజన విద్య ఇవి లేకుండా మనమనుకొన్న వేగంతో లక్ష్యాలను చేరలేము. ఆధునిక, సాంఘికాభివృద్ధి చెందిన ప్రతి కార్యంలోనూ వయోజన విద్య ప్రాథమిక అవశ్యకత అవుతుంది అని ప్రణాళికా సంఘ మాజీ సభ్యుడు శ్రీ ఆచార్య వి.కె.ఆర్.వి. రావు చెప్పారు.

ప్రాధాన్యత:- ప్రతిరంగంలో పనిచేసే వారికి వయోజన విద్య ఎంతైనా అవసరం వున్నది. వ్యవసాయదారులకు వయోజన విద్య కల్పించడం వల్ల భూసంరక్షణ, నీటి ఉపయోగం, పాడి పరిశ్రమ, పశుపోషణ, మల్టిపుల్ క్రాపింగ్, సాంద్ర వ్యవసాయం తదితర అంశాలను విజయవంతంగా అమలు పరచడానికి వీలవుతుంది. వివిధ రంగాల్లో ఆధునిక శాస్త్రీయ, సాంకేతిక, పరిజ్ఞానాన్ని ఉపయోగించి కొత్త పథకాలను అమలు చేయటానికి అక్షరజ్ఞానం మౌలికావసరం, అదృష్టవశాత్తో, దురదృష్టవశాత్తో మనదేశంలో 18 ఏళ్ళు నిండిన ప్రతి మనిషికి ఓటు హక్కు వుంది. దాన్ని సద్వినియోగపరచుకొనే కనీసవిద్యాజ్ఞానం కల్పించకపోవడం వల్ల ఆశించిన ప్రయోజనాలు కలగలేదు. ఈ సమస్య రూపుమాపాలంటే వయోజన విద్యను ప్రోత్సహించాలి. విద్య, ప్రజాస్వామ్య వ్యవస్థకు జీవగర్ర వంటిది. ప్రజల్లో వున్న మూఢ విశ్వాసాలు, మూర్ఖత్వాన్ని సమూలంగా, నాశనం చేయాలన్నా, ప్రజలను కర్తవ్య నిర్వహణవైపు మళ్ళించాలన్నా వయోజన విద్య వ్యాప్తి ఒక్కటే మార్గం.

సంక్షిప్తంగా చెప్పాలంటే ప్రజాస్వామ్య నిర్మాణానికి, మత సంఘీభావాన్ని పటిష్ఠం చేయడానికి, జాతీయ పునర్ నిర్మాణ కార్యక్రమాన్ని త్వరితగతిని పురోగమింప చేయడానికి వయోజనవిద్యకు మన ప్రణాళికలో అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.

వయోజన విద్య:- వ్యక్తి తన కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి వదన, లేఖన, అంకగణిత పరిజ్ఞానాన్ని కలిగించేదే వయోజన విద్య ప్రజలను అక్షరాస్యులుగా చేయడమేగాదు ఆధునిక సాంఘిక, ప్రజాస్వామిక వ్యవస్థలో ఆరోగ్యవంతమైన పౌరులుగా తయారు చేయడమే దాని లక్ష్యం అని మాజీ కేంద్ర విద్యాశాఖమంత్రి శ్రీ మౌలానా అబ్దుల్‌కలామ్ అజాద్ చెప్పారు. సాంఘిక విద్యా భావనను స్పష్టంగా నిర్వహించడానికి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ 1963లో ఒక కరపత్రాన్ని ప్రకటించింది.

ఈ నిరక్షరాస్యత నిర్మూలనకై కొఠారి కమిషన్ రెండు మార్గాలను సూచించింది-

వాటిలో సామూహిక విద్యా పద్ధతిలో దేశంలో గల విద్యావంతులైన స్త్రీ, పురుషులనందరిని ఒక సేనగా తయారు చేసి నిరక్షరాస్యత నిర్మూలన కార్యక్రమాలకు ఉపయోగిస్తే కొద్దికాలంలోనే ఎక్కువ మందిని అక్షరాస్యులుగా చేయడానికి వీలవుతుంది. సెలెక్టివ్‌విధానం ఆర్థిక రంగంలో ప్రత్యేక స్వభావం గల వృత్తులు అవలంబించే వివిధ సముదాయాలపై ఉపయోగించబడటంవలన వ్యవసాయదారులు, కార్మికులు, జాలరులు, చిత్రకారులు, గృహిణులు తదితరులను ఎన్నుకొని, విద్య గరవడంలో ఉద్దేశ్యం కేవలం చదవడం, వ్రాయుట, లెక్కలు, నేర్పడం కాక నవీన వ్యవసాయం పద్ధతులను గృహోలను చక్కగా తీర్చిదిద్దడం, ధాన్యాన్ని భద్రపరచడానికి ఉపయోగించే నవీన పద్ధతులు, వివిధ వృత్తులకు సంబంధించిన జ్ఞానాన్ని ఇవ్వడం, పారిశ్రామికరంగంలో అధికోత్పత్తికి దోహదం చేస్తుంది. పైన చెప్పిన రెండు విధానాలను అనుసరించి నిరక్షరాస్యతను నిర్మూలించవచ్చును.

వయోజన విద్య అనుసరణ కార్యక్రమాలు (జన శిక్షణాలయాలు) పుస్తకాలను తయారు చేసి సరఫరా చేయుట గ్రంథాలయాలను, పత్రికలను చదివించుట, వయోజన విద్యకు కావలసిన సిబ్బందికి శిక్షణ నిచ్చి తయారుచేయుట, వయోజన విద్య సమన్వయపై పరిశోదనలు జరుపుట, పాఠ్యపుస్తకాలను తయారు చేసి సరఫరా చేయుట, దానితోబాటు, పారిశ్రామిక రంగాలలో ఆధునిక శాస్త్రీయ విషయాలలో, వయోజనులకు అభిరుచిని కలిగించే విషయాలలో తగిన సాహిత్యాన్ని వార్తా సంచికలు, మాగజైనులు, పత్రికల ద్వారా వెలువరించాలి. వయోజన విద్యలో నిపుణులైన ఉపాధ్యాయులకు ఉపకరించే గైడెన్స్ పుస్తకాలను తయారు చేయాలి. నమూనాలు, చార్టులు, ఫ్లెయిలు మున్నగు వివిధ రకాలయిన శ్రవ్యదృశ్యోపకరణాలను, తయారు చేయాలి. ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలలో గల ప్రజలు పుస్తకాలను, మలభంగా పొందేందుకు పుస్తకాలు సరఫరా చేయాలి.

గ్రంథాలయాలను, పఠనాలయాలను స్థాపించాలి. ఇట్లా చేయడం వల్ల కొత్తగా నేర్చుకున్నవారు మరిచిపోకుండా వుండడమేకాక ఇంకా ఎక్కువ జ్ఞానాన్ని గడిస్తారు. అలాగే 1961 సంవత్సరంలో జరిగిన సర్వే ప్రకారం విద్యావంతులలో 32.2 శాతం 8వ తరగతి లేక అంతకంటే ఎక్కువ చదువుకున్నవారని తేలింది. మన దేశంలో వివిధ రకాలైన విద్యా కార్యక్రమాలలో భాగంగా వయోజన విద్యా నిర్వాటు చేశారు. వయోజన పాఠశాలలు, విద్యా పీఠాలు, సాయంకాలపు కళాశాలలు, కమ్యూనిటీ కేంద్రాలు వెలకొల్పడం చాలా మంచిది. అలాగే పారిశ్రామిక కార్మికులలో వయోజన విద్య ద్వారా జ్ఞానాన్ని, నైపుణ్యతను పెంపొందించడానికి బొంబాయిలో ఫాలి వెలింట్ సెంటర్ వయోజన విద్యా కేంద్రం స్థాపించబడింది. వయోజన విద్య నిర్వహణకు కావలసిన సిబ్బందికి శిక్షణ యిచ్చి వారినితయారు చేయాలి. వర్క్‌షాపులను ఏర్పాటు చేయాలి. వయోజనులకు తోలు బొమ్మలాటలు,నాటకాలు, సంగీతం, నభలు, జానపద నృత్యాలు, బుర్రకథలు వంటి సాంస్కృతిక వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి. వయోజన విద్యా వ్యాప్తి స్వచ్ఛంద సేవా సంస్థల కృషి చేస్తున్నాయి. (1) బొంబాయి నగర సాంఘిక విద్యార్థి కమిటి, (2) లిటరసీహౌస్, లక్నో, (3) ఆంధ్ర మహిళాసభ, హైదరాబాద్, (4) పశ్చిమ బెంగాల్ వయోజన విద్యా సంఘం, (5) గుజరాత్ విద్యా పీఠం (6) కస్తూరిబాయి ట్రస్టు గుజరాత్ (7) మైసూరు రాష్ట్ర విద్యాకౌన్సిల్ మొదలగు సంస్థలు ఈ దిశలో తోడ్పడుతున్నాయి.

సమాజ ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, విద్యా అభివృద్ధికి సహకరించడంలో విశ్వవిద్యాలయాల పాత్ర వుందని, కొఠారి కమిషన్ పేర్కొన్నారు. వృత్తి పని చేసుకొనే వయోజనులకు సాయంకాలం తరగతులు ఏర్పాటు చేయాలి. నిరక్షరాస్యత నిర్మూలనకు వివిధ రంగాలలో అభివృద్ధికి తగిన పథకాలు రూపొందించాలి. అలాగే చెరసాలలో వున్న ఖైదీలకు అక్షరాస్యత తరగతులు నిర్వహించాలి. గ్రామీణ ప్రాంతాలలో వయోజనులు ఉపాధ్యాయులతో సహకరించారు. ఎక్కువ మంది విరామకాలాన్ని, త్రాగుడు, జూదం మున్నగు దురలవాట్లలకు వినియోగిస్తారు. పంచాయితీ పురపాలక సంఘాల సిబ్బంది సహకారంతో వయోజనులకు విద్య యొక్క ప్రాముఖ్యత తెలిపి వయోజనులను విద్యా కేంద్రాలకు హాజరయ్యేట్లు చూడాలి. అంతే కాకుండా ఇందుకు స్వచ్ఛంద సేవాసంస్థలను ప్రోత్సహించి సాంఘికకార్యక్రమాలు చేపట్టేట్లు చూడాలి. 1990 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి వారు అంతర్జాతీయ అక్షరాస్యతా సంవత్సరంగా ప్రకటించారు. దీన్ని పురస్కరించుకొని అక్షరాస్యత ఉద్యమాలలో వివిధ వయోజన విద్యా కార్యక్రమాలు చేపట్టునట్లు లక్ష్యంగా 1995 నాటికి దేశంలో 15-35 సంవత్సరాల మధ్య వయస్సుగల నిరక్షరాస్యులందరిని, అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ఈ అక్షరసాధన కృషిలో వయోజన విద్యా కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయి. నెహ్రూ యువక కేంద్రం ప్రభుత్వ శాఖ ద్వారా నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా చేయడం కష్టం కాబట్టి కృషిలో కళాశాలలు, హైస్కూలు, స్కౌట్స్, గైడ్స్ తదితర విద్యార్థిని, విద్యార్థులు, స్వచ్ఛంద సేవాసంస్థలు సహకారంతో అక్షరాస్యతను కల్పించడానికి పూనుకోవాలి.

- ఎం. పుల్లయ్య

మాదకద్రవ్యాలమీదప్రసారయుద్ధం

ఆకాశవాణి భారతవైద్య పరిశోధనా మండలి కలసి మొదటిసారిగా సంయుక్తంగా "రేడియో డేట్" అనే ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రసారం చేయటమైంది. మాదకద్రవ్యాల వినియోగం, మద్యపానం, పొగతాగడం దేశంలో గుదివియంగా పెరిగిపోవడాన్ని అరికట్టడానికి దీన్ని ఉద్దేశించారు.

కార్యక్రమంలో 28 భాగాలుంటాయి. దీనిని పదహారు భాషలలో ప్రసారం చేస్తారు. మాదకద్రవ్యాల వినియోగం, మద్యపానం, పొగతాగడం వల్ల కలిగే శారీరక సామాజిక ప్రమాదాలను గూర్చి తెలియజేస్తారు.

ఈ కార్యక్రమానికి రెండువైపులా ప్రసారం చేసే పద్ధతిని అనుసరిస్తారు. సైన్స్ ప్రాముఖ్యతనుప్రసారం చేయడానికి పూర్వం ఈ పద్ధతిని ఆకాశవాణి విజయవంతంగా అమలు జరిపింది.

ఈనెల నాల్గు, అయిదో తేదీలలో జరిగిన ఒక వర్క్‌షాప్‌లో ఆకాశవాణి, భారత వైద్య పరిశోదనా మండలి అధికారులు, స్వచ్ఛంద సేవాసంస్థల ప్రతినిధులు, వైద్యం తదితర రంగాల్లోని నిపుణులు పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లోనే "రేడియో డేట్" కార్యక్రమరూపకల్పనకు అంకురార్పణ జరిగింది.

ఈ కార్యక్రమం మొదటి, చివరి భాగాలు కాక, పది భాగాలు పొగతాగడం, పొగాకు నమలడం వల్ల కలిగే ప్రమాదాలు తెలియజేయడానికి కేటాయించారు.

మద్యపానంవల్ల కలిగే దుష్పరిణామాలకు అయిదు భాగాలు, మాదకద్రవ్యాలు వల్ల సంభవించే వికృత పరిణామాలు తెలుపడానికి మరో అయిదు భాగాలు కేటాయించారు.

ఈ కార్యక్రమంపై భారతీయ వైద్యపరిశోదనా మండలి అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఉషాలూత్రా ఎంతో ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాలు, మత్తుపానీయాలు వల్ల కలిగే హానిపై తాము ఎన్నో పరిశోదనలు చేశామని, అయితే మొదటిసారిగా వీటిపై ప్రజల పద్దకు తాము సందేశాన్ని తీసుకొని వెళ్ళే వీలు ఈ కార్యక్రమంవల్ల ఏర్పడిందని ఆమె పేర్కొన్నారు.

వమాచారం, విద్య ప్రచారానికి సంబంధించి గత దశాబ్దంలో ఆకాశవాణి టి.వి.తో పోటీపడలేకపోయింది.అయినప్పటికీ భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఆకాశవాణి కార్యక్రమాలను విశేష సంఖ్యలో ప్రజలు వింటున్నారు.

ఎంతగానో ఆకట్టుకుంది

మీ సూపర్‌ఉమన్ కథ మా ఇంటిల్లిపాదిని ఎంతగానో ఆకట్టుకుంది. ఎప్పుడు తెల్లవారుతోంది, ఎ

కడప ప్రిన్సిపల్ జిల్లాజడ్జివారికోర్టులో

O.S.No. 532/1989

దొంతు సుధాకర్,
S/o.పుల్లయ్య 49,
వస్త్రభారతి,
ప్రొద్దుటూరు. పిటిషనరు

VS

Nil రెస్పాండెంట్లు

మైనర్లు అయిన దొంతు గోపీకృష్ణ తండ్రి సుధాకర్‌యొక్క క్రింద కనబరిచిన ఆస్తిని అమ్ముటకు పర్మిషన్‌కోరి పిటిషన్ దాఖలు చేసినారు. ఎవరికైనా ఆక్షేపణలున్న 2-2-1990 వ తేదీన పై కోర్టులో హాజరై తెలుపుకొనవలెను.

షెడ్యూలు

The property situated in S.No. 29/2 Kothapalli village, Proddutur Sub District, Cuddapah District, Plot No. of the property is 26 in Vastrabharathi within the following boundaries. East Plot No. 27, West Plot No. 25, North Sandhu, South Public, Road, Extent of property is Ac. 0.01 cent or 0.06 Hectors. Measurement for East to West is 15 Feet or 4.577 Metres. North to South is 40 feet or 12.00 metres.

C.K.బ్రహ్మయ్య,
పిటిషనరుయొక్క అడ్వకేటు.

IN THE COURT OF THE Third ASSISTANT JUDGE: CITY CIVIL COURT AT HYDERABAD.

O.S.No. 2040 of 1989

Between:-

CANARA BANK,
Lallapet,
Hyderabad
..PLAINTIFF

A N D

P. YADAGIRI and two others
..DEFENDANTS

To
SRI P. YADAGIRI,
S/O. P. Mallaiah,
R/O. H.No. 12-1-597,
Shantinagar,
Lallapet,
HYDERABAD.

Sir,

WHEREAS the Plaintiff has filed the above suit against you for recovery for a sum of Rs. 5,838-50 Ps. The case is posted to 5th February, 1990 at 10.30 AM. for your appearance either in person or through an Advocate.

Take notice that in default of your appearance on the above date, the case will be decided to exparte.

BY ORDER OF THE COURT
Secunderabad,
Dt. 30th September, 1989.

P. RANGA REDDY, B.Com.LLB
ADVOCATE
7-2-181. Second Floor,
Ghasmandi Road,
SECUNDERBAD - 500 003.

కడపజిల్లాజడ్జివారికోర్టులో

O.P.No. 533/89

In the matter of the Estate of minors (1) I. subbarayudu, S/o. Subbarayudu, aged about 13 years, Hindu, (2) Ipparla Madhusudhan Naidu, S/o. Subbarayudu, aged about 7 years,. Minors represented by father, guardian Ipparla Subbarayudu, S/o. Balasubbaiah, Kondayapalli (v) Cuddapah Mandal, Cuddapah District Petitioner.

VS

Nil Respondents

ప్రకటన

పై దావాలో పిటిషనర్లుకు (మైనర్లుకు) సంబంధించిన దిగువ కనబరిచిన షెడ్యూలు దాఖలాస్థిరాస్తిని 1 మరియు 2 మైనర్లకు తండ్రి, గార్డియన్ అయిన ఇప్పర్ల సుబ్బరాయుడు విక్రయించుటకుగాను పై కోర్టువారి పర్మిషన్ కోరుతూ సదరు పిటిషన్ దాఖలు చేసినారు. ఎవరికైనా ఆక్షేపణలున్న 5-2-90 వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేనంతట సదరు షెడ్యూలు దాఖలాస్థిరాస్తిని పిటిషనర్ల తండ్రి, సంరక్షణకర్త అయిన ఇప్పర్ల సుబ్బరాయునికి విక్రయించుటకు అనుమతి జారీ చేయబడునని తెలియజేయడమైనది.

షెడ్యూలు

కడప డిస్ట్రిక్ట్, కడప సబ్ డిస్ట్రిక్ట్, కడప మండలం, చిన్న చౌకుపంచాయతి, చిన్నచౌకు గ్రామపాలంలో సర్కారు తరి డి.నెం. 74/2లో 0-07 సెంట్లు పైకి 0-01 1/4సెంటు లేక 0.006 హెక్టార్లుగల జాగాకు చెక్కుబంది. తూర్పు: బలసింగుపల్లె శ్రీరాములురెడ్డి జాగా పడమర: కొత్త పెద్ది సుబ్బరాయుడు కుమారుడు శ్రీనివాసులు వగైరాల మిద్దె రూము. ఉత్తరం బలరామిరెడ్డి జాగా దక్షిణం: మదరాసురోడ్డు. ఈ లోగా తూ.వ. 21 లింకులు. ఉ.ద. 60 లింకులుగల 1 1/4సెంటుజాగా విక్రయమౌతోరు.

Y.CHANDRASEKHARREDDY,
పిటిషనరుయొక్క అడ్వకేటు.

'చెన్నా'కు సమస్యలహారాలుసిద్ధం!

కదిరి, జనవరి 27:

కదిరి నియోజకవర్గంలోని మడ్డిలేరు ప్రాజెక్టును 18 కోట్ల రూపాయిల వ్యయంతో నిర్మిస్తారు.

ఈ ప్రాజెక్టు క్రింద దాదాపు 14 వేల ఎకరాలు సాగులోనికి వస్తుంది. 1987లో మాజీ ముఖ్యమంత్రి కదిరి నియోజకవర్గంలోని పెడబల్లి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 4.5 కోట్ల రూపాయలను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. కంట్రాక్టర్ గత ఎన్నికలలో శాసనసభకు ఎన్నికైనందువల్ల పని ఆగిపోయింది. తిరిగి టెండర్లు పిలుస్తారా, లేదా కంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం పనులు కొనసాగిస్తారా అనే సందేహంతో నియోజకవర్గ ప్రజలు వున్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి సమస్యల పత్రంతో ఇవ్వాడానికి నియోజకవర్గ ప్రజలు సిద్ధపడ్డారు.

కానా 1977లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి కదిరి నియోజకవర్గంలోని కటారుపల్లె నందలి యోగి వేమన సమాధిని దర్శించి, అక్కడివరకు తారు రోడ్డు వేయించి, ఇక్కడే వేమన విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయించి వేమన గురించి పరిశోధనలు చేయడానికి వీలుగా ఈ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు అప్పటిలో ఇక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రభుత్వాలు మారినాయి. కొత్త పాలకులు ఈ విషయం పట్టించుకోలేదు. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెస్ పాలన మొదలైంది.

ఈసారి అయినా యోగి వేమన విజ్ఞానకేంద్రం, పరిశోధనా కేంద్రం ఇక్కడ ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్ళి సమస్యను పరిష్కరించవలసినదిగా కోరనున్నట్లు తెలుస్తోంది.

కదిరి నియోజకవర్గంలోని తలుపుల మండలంలోని కొండారెడ్డి చెరువు తెగి దాదాపు 40 సంవత్సరాలు గడుస్తున్నా గత ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. తెలుగుదేశం పాలనలో స్థానిక శాసనసభ్యులు శ్రీ అబ్దుల్ రసూల్

ఈ చెరువు కట్ట నిర్మాణానికై అప్పటి మైనర్ ఇరిగేషన్ మంత్రి శ్రీ డి.నాగిరెడ్డిని ఇక్కడికి ఆహ్వానించి సమస్యను వివరించగా అక్కడికక్కడే మంత్రి ఉన్నతాధికారులను చెరువు కట్ట నిర్మించవలసిందిగా ఆదేశించారు. ఇందుకు ఎస్టిమేట్స్ తయారు చేయించారు. దాదాపు

రైతుల నష్ట పరిహారంతోబాటు 50 లక్షల రూపాయల ఖర్చు అవుతుందని ఉన్నతాధికారులు తెలిపారు. 'దేశం' ప్రభుత్వం మారిపోవడం కాంగ్రెస్ పాలన రావడం స్థానికంగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మహమ్మద్‌షాకీర్ గెలవడం, ఇక్కడి ప్రజలకు కొండారెడ్డి చెరువు విషయమై హామీ ఇవ్వడం జరిగింది. చీఫ్ ఇంజనీర్ మైనర్ ఇరిగేషన్ హైదరాబాద్ కార్యాలయంలో ఫైలుకు కాలదోషం తీరినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఈ

చెరువు కట్ట నిర్మించాలని ఇక్కడి ప్రజలు ఆందోళన ద్వారా గతంలో ప్రభుత్వం కన్నులు తెరిపించారేతప్ప పూర్తి ఫలితం ఆశించినీతిలో నెరవేరలేదు. ఈ సమస్యను పరిష్కరించాలని నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు తెలుస్తోంది.

రేసులఎంపికలు

హైదరాబాద్, జనవరి 27: (28.1.1990) నాడు జరిగే హైదరాబాద్ రేసుల ఎంపికలు.

1 వ రేసు: 1.ఇన్వొకేషన్ 2.మెగాస్టార్ 3.సీక్రెట్‌పీనియన్
2 వ రేసు: 1.ప్యూనస్స్ 2.ధ్వని
3 వ రేసు: 1.గోల్డియస్‌స్టార్ 2.మిస్‌ఫోన్సెకా 3.జంగిల్‌గోల్డ్
4 వ రేసు: 1.గ్లోబ్‌ట్రాటర్ 2.జులుప్రిన్స్ 3.కేనన్‌గోల్డ్
5 వ రేసు: 1.ముస్టాంగ్ 2.టచ్‌ఆఫ్‌క్లాస్ 3.అన్‌డాంటెడ్
6 వ రేసు: 1.స్టాంజా 2.సెల్‌క్లైడ్‌బ్యూటీ 3.జీనియస్‌ప్రిన్స్
7 వ రేసు: 1.క్యూపిడాన్ 2.సికిందరేఆజమ్ 3. డేవిడాఫ్
8 వ రేసు: 1.న్యూజనరేషన్ 2.కంటిన్యూటీ 3.క్లవర్‌హేన్
9 వ రేసు: 1.తాసేషా 2.కింగ్స్‌డేల్ 3.రోమన్‌ఆర్ట్

డేన్‌బెస్ట్: ప్యూనస్స్

జాక్‌పాట్ : 4,5,6,7,8
మెడటిట్రిబుల్ 2,3,4
రెండవ ట్రిబుల్ 7,8,9
తనాలా : 3,5,6,8,9

వేలము ప్రకటన

దక్షిణరైల్వే- పనికిరాని రెయిల్స్, స్లీపర్లు, రోలింగ్ స్టాక్స్, నాన్-ఫెరస్ స్క్రాప్స్, యంత్రములు, వేస్టు పేపరు, ఖాళీ డబ్బాలు తేది 7-2-90 జి.ఎ.సి./తిరువళ్ళి 4-2-90 జి.ఎస్.డి./పెరంబూరు, 21-2-90 సి.ఓ.ఎస్./అయనవరం, 28-2-90 ఎ.పి./మైసూరు నందు ఉ.10.30గంటలకు వేలము వేయబడును.
Galley&Co., Madras-600002

కడప 4వ అదనపు జిల్లామునసబువారికోర్టులో

S.C.No.40/89

రాయలసీమగ్రామీణబ్యాంకు,
రామనపల్లె,
చెన్నూరుమండలం వాది

VS

1.గజ్జల ఓబుళమ్మ ఉరఫ్ రాజమ్మ W/o ఏసుదాసు ఉరఫ్ ప్రభుదాసు
2.కానాలచిన్నక్క, W/o జీవయ్య, ఉరఫ్ చిన్నముని, హరిజనవాడ చిన్నమాచుపల్లె,
చెన్నూరుమండలం ప్రతివాదులు

నోటీసు

పై దావా ప్రతివాదుల నోటీసుకుగాను 12-2-90 వ తేదికి వాయిదా వున్నది. వాయిదాకు ప్రతివాదులు హాజరు కానంతట ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

21-1-90 కె. పద్మనాభయ్యగుప్త,
కడప వాది అడ్వకేటు

కడపప్రధానజిల్లా మునసబువారికోర్టులో

O.S.No. 629/89

ఏటూరు నరసింహులు వాది

VS

గుండపల్లి వెంకటప్ప,
S/o గురప్ప
జిల్లాపరిషత్ హైస్కూలు,
మైదుకూరు,
కడపజిల్లా ప్రతివాది

నోటీసు

పై దావాలో వాది ప్రతివాదిపైన రూ. 5160-00లకు దావా దాఖలు చేసినారు. సదరు దావాలో ప్రతివాది పై కోర్టులో 6-2-90వ తేదిన ఉదయం 10.30 గంటలకు హాజరై ఆక్షేపణలేమైనావున్న తెలుపుకొనవచ్చును. లేనంతటు ప్రతివాదిపైన పరోక్షముగా తీర్మానించబడును.

23-1-90 పి. సీతారామయ్య,
కడప వాదితరపు అడ్వకేటు.

వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయము, కడప.

ఆర్.సి.నెం.732/89
తేది 19-1-1990.

టెండర్ నోటీసు

ఈ కార్యాలయ అవసరమునకుగాను అచ్చు చేసి సరఫరా చేయ వలసిన పుస్తకములు మరియు ఫారములు మరియు స్టేషనరీ వస్తువులు సరఫరా చేయుటకుగాను అసక్తి గల సంబంధిత సరఫరాదారులనుండి వేరువేరు టెండర్లు కోరబడుచున్నది.

టెండరుదారులు తమ టెండరు మొత్తము పై 1.5 శాతం టెండరు ధరవత్తుగా కార్యాలయమునందు నగదు రూపముగా చెల్లించి పొందిన రశీదును తమ టెండరునకు జతపరచవలెను.

టెండర్లు తేది 8-2-90 సాయంత్రం 3.00 గంటలకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము 3.30 గంటలకు హాజరైన టెండరుదారులు లేక వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును. టెండరు ఫారములు ఉచితముగా కార్యదర్శి గారి నుండి లిఖిత పూర్వక దరఖాస్తు ద్వారా కార్యాలయము పని చేయు దినములలో 5-2-90 మరియు 6-2-90 తేదీలందు మాత్రమే సరఫరా చేయబడును.

ఇతర వివరములు కార్యాలయము పని చేయు వేళలలో కార్యదర్శిగారి నుండి తెలుసుకొనవచ్చును.

స్థలము: కడప
19-1-90 కార్యదర్శి,
వ్యవసాయ మార్కెట్ కమిటి.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా పెరేడ్‌ను తిలకిస్తున్న రాష్ట్రగవర్నర్ శ్రీమతి కుముద్‌బెనెర్జీ.

ఆరోపణలుమాని ప్రజాసేవచేయండి!

తుంగతుర్తి, జనవరి 27:: (నవవార్త) హత్యా రాజకీయాలు, అలజడులు సృష్టిస్తూ ప్రజల్ని భయభ్రాంతుల్ని చేస్తున్న తుంగతుర్తి నియోజకవర్గ మార్క్సిస్టుపార్టీవారు తమపై వివిధ ఆరోపణలు చేస్తున్నారని, ఇది తగదని తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ శ్రీ తోట సోమయ్య విలేఖరులతో అన్నారు.

గోరంట్ల గ్రామ నివాసి బందు సోమయ్యను, అన్నారం గ్రామనివాసి ఎసుమల్ల రాములును గతంలో హత్య చేయించిన శ్రీ బి.ఎస్.రెడ్డి మాజీ ఎ.పి, ఇటీవల కాంగ్రెస్ శాసనసభ్యుడైన శ్రీ ఆర్.దామోదర్‌రెడ్డి హత్యారాజకీయాలకు పాల్పడుతున్నారనడం హాస్యాస్పదమని అన్నారు. గత ఎన్నికల రోజున అన్నారం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త శ్రీ సోమనర్సయ్యపై మరియు ఎం.వెంకటరెడ్డిపై దాడులు చేయించడం, వరి కుప్పలు తగులబట్టించడం ఎంత దారుణమో ప్రజలకు తెలుసునని, ఇలాంటి అసత్యపు ప్రకటనలు చేయించడం రాజకీయాలకు తగవని శ్రీ తోట సోమయ్య అంటూ హత్యారాజకీయాలుమాని, తమ ఓటమికి గల కారణాలను ఆత్మవిమర్శన చేసుకుంటూ ప్రజలకు సేవలందించాలన్నారు.

రిజర్వ్‌బ్యాంక్ చట్టాన్ని సవరించాలి

బెంగుళూరు, జనవరి 25:

ద్రవ్యస్థిరత్వసాధనకోసం భారత రిజర్వ్‌బాంక్‌కు విశేషాధికారాలను, స్వయం ప్రతిపత్తిని కల్పించేవిధంగా భారత రిజర్వ్ బాంక్ చట్టాన్ని సవరించాలని ప్రముఖ ఆర్థికవేత్త శ్రీ పి.ఆర్.బ్రహ్మానంద గురువారం పిలుపునిచ్చారు.

'భారత రిజర్వ్‌బాంకుకు స్వయంప్రతిపత్తి అనే అంశంపై ఇక్కడ జరిగిన ఒకరోజు సదస్సులో 'ప్రసంగిస్తూ' ద్రవ్యోల్బణాన్ని అరికట్టేందుకు ప్రభుత్వంవద్ద నున్న నగదు విలువలను కాగితపు కరెన్సీతో హెచ్చించడం లేదా తగ్గించడంతప్ప మిగతా అధికారాలేవీ ఆర్‌బిఐకి లేవని ఆయన చెప్పారు. సివిల్ సర్వెంట్లుగా పనిచేసిన చాలామందిని రిజర్వ్‌బాంకు గవర్నర్లుగా చేసి ప్రభుత్వం, ఆర్థికమంత్రులు "బంగారుబానిసలు"గా చూసిందని ఆయన అన్నారు.

రిజర్వుబాంకు గవర్నర్‌ను, బోర్డు సభ్యులను నియమించే అధికారం కేంద్ర ప్రభుత్వానికుంది. అత్యున్నత ద్రవ్యసంస్థఅయిన రిజర్వుబాంకును నిర్దేశించే హక్కు బాంకు నిర్ణయాలను ప్రక్కనపెడుతూ కొత్త నిర్ణయాలను తీసుకొనే హక్కు కేంద్రప్రభుత్వానికుంది.

బాంకుల జాతీయకరణతో రిజర్వు బాంకు అధికారాలు ఇంకా తగ్గిపోయాయి. అంతకుపూర్వం షెడ్యూల్ బాంకుల నియంత్రణ అధికారం రిజర్వ్ బ్యాంకులకు వుండేది. జాతీయకరణతో ఆ అధికారం ఆర్థికమంత్రిత్వశాఖకు లభించింది. అయితే కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మధుదండావతె బాంకు వైర్నల్ల నిర్ణయక మిటీలో ఆర్‌బిఐకి ప్రాతినిధ్యం కల్పించి రిజర్వుబాంకు అధికారాలు పెంచారని ఆయన చెప్పారు.

ఆర్థికమంత్రిత్వశాఖ, సుప్రీంకోర్టు, ఆర్థికవేత్తలకు ప్రాతినిధ్యంవహించే ముగురుసభ్యుల కమిటీని ఏర్పాటుచేసి ఆర్‌బిఐ గవర్నర్‌గా ప్రముఖ ఆర్థికవేత్తను ఎంపికచేసే అధికారాన్ని కమిటీకి ఇవ్వాలని ఆయన చెప్పారు. బాంక్ గవర్నర్‌కు డిప్యూటీ గవర్నర్, బోర్డు సభ్యులను నియమించే అధికారంవుండాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఆర్‌బిఐకి ఏమైనా నిర్దేశిస్తే ఆ విషయాన్ని పార్లమెంటుకు తెలపాలని ఆయన అన్నారు.

రిజర్వుబాంకు నుండి ప్రభుత్వం తీసుకొనే అప్పుకు పరిమితి ఉండాలని ప్రభుత్వ ఆర్థికవేత్తలు భావిస్తున్నారని ఆయన చెప్పారు.

వినియోగదారులూ! హక్కులు ఉపయోగించుకోండి

కోరుట్ల, జనవరి 27:

వినియోగదారులు అడుగడుగునా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారనీ కోరుట్ల వినియోగదారుల సంఘ అధ్యక్షుడు కటకం గణేశ్ అన్నారు.

1986 లో వినియోగదారుల పరిరక్షణ చట్టం అమలులోకి వచ్చిందనీ ఇంతేగాక చట్టపరంగా వినియోగదారులకు ఎన్నోరకాల హక్కులు ఉన్నాయనీ వీటిని ప్రతిఒక్కరు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ప్రభుత్వ చౌకధరల దుకాణాల్లో ఎన్నో రకాల అవకతవకలు జరుగుతున్నాయనీ, కాని వాటి గురించి మనకెందుకులే అని అనుకోకుండా ఏమైనా అవకతవకలు ఎవరి దృష్టికివచ్చినా వారు వినియోగదారుల సంఘంకు తెలపాలని ఆయన వినియోగదారులను కోరారు. ఈ సంఘం వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నదని శ్రీ గణేశ్ అన్నారు.

బాగుపడితే తప్పులేదు

నారాయణపేట, జనవరి 27: (నవవార్త) కులప్రాతిపదికపై సంఘాలు ఏర్పాటు చేసుకొని తమ వర్గాలు బాగుపడుతాయని తలస్తే తప్పేమీలేదని, కాని కులంపేరుతో తప్పుత్రోవపట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో కులంపేరుతో ఎన్నికల్లో గెలువాలనుకోవడం, ఎన్నికల్లో పోటీ చేయడం తప్పని నారాయణపేటలో మున్నూరు కాపు సంఘం ఇటీవల మక్తల్ శాసనసభ్యుడు శ్రీ సి.నర్సిరెడ్డికి ఏర్పాటు చేసిన సన్మానసభలో శ్రీ రెడ్డి ప్రసంగించారు. తనను ఎం.ఎల్.ఎగా తిరిగి ఈ నియోజకవర్గంనుండి గెలిపించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ ఎం.ఎల్.ఎ చేసే విధులను ఆయన చివరంగా విశదీకరించారు. తన బాధ్యత ఈ ప్రాంతపు ప్రజల బాగోగుల గురించి అసెంబ్లీలో ప్రభుత్వానికి తెలియపర్చడం, ఈ నియోజకవర్గం అభివృద్ధికొరకు నిధులు మంజూరు చేయుకు అసెంబ్లీలో చర్చించడంలాంటి పనులు ఎం.ఎల్.ఎగా తాను చేయగలనని, కాని కుటుంబసమస్యలను, కోట్లాట పరిష్కారములు చిన్న చిన్న పనులు, పైరవీలు మాత్రం ఎం.ఎల్.ఎగా చేసేపనులు కావని ఆయన అన్నారు. స్వార్థరాజకీయ ప్రయోజనాలకొరకు జనం మనస్సులో తప్ప భావాలతో లాభపడేందుకు ప్రయత్నించే కుల రాజకీయాలకు ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. రాష్ట్రం పారిశ్రామికంగా వివిధ రంగాలలో చాలా వెనుకబడి వుందని, ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలోని వ్యవసాయ భూములు నిస్సారవంతమైనవని, ఎంతో కష్టించిపనిచేస్తే కూడా కడుపునిండా తిండికి నోచుకోలేకపోతున్నారని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని మక్తల్ ప్రాంతం భారతదేశంలోనే వర్షాపాతంలో తక్కువని రికార్డు వుందని అన్నారు. ప్రకృతి వైపరీత్యంతోపాటు అనేక రంగాలలో మక్తల్ నియోజకవర్గం పూర్తిగా వెనుకబడి వుందని శ్రీ రెడ్డి అన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించి 40 ఏళ్ళు గడిచినాకాని ఈ ప్రాంతం అభివృద్ధి చెందలేకపోతున్నదని అన్నారు. శాసనసభ్యునిగా తాను అసెంబ్లీలో ఈ ప్రాంతపు సమస్యలను మాత్రమే తీసుకొని వెళ్ళి ప్రభుత్వానికి తెలుపుతానని, వాటి యొక్క పనులు చేసే అధికారం తనకులేదని అన్నారు. మున్నూరుకాపు సంఘం తనకు అభినందన సభ ఏర్పాటు చేసినందులకు తన సంతోషాన్ని వ్యక్తపరుస్తూ సంఘం ద్వారా కులంలోని బీదవర్గానికి చేయూతనిచ్చి వారి పిల్లలను విద్యారంగంలో ఆర్థిక సహాయం చేసి అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ముఖ్యంగా కాపు కులం సంఘం ఏర్పాటు చేసి వ్యవసాయం అభివృద్ధిపట్ల కృషి చేయుటకు సహకారం కోరడం జరిగింది. వ్యవసాయ రంగంలో, అభివృద్ధి రంగంలో న్యాయం చేయుటకు కలిసికట్టుగా కృషి చేయాలని, తమకు అన్యాయం జరిగితే ఆందోళన చేయుటకు కూడా పూనుకోవలసివస్తుందని ఆయన హెచ్చరించారు. ఎవరి బాధ్యతలు వారు నిర్వర్తించాలని సూచించారు. సమావేశానికి మున్నూర్ కాపు సంఘం నారాయణపేట అధ్యక్షులు శ్రీ బాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ వై.ఎల్లారెడ్డి డా.పి.నర్సింహారెడ్డి, శ్రీ కె.వెంకట్‌రెడ్డి, శ్రీమతి ఆర్. సువర్ణమ్మ, దామరగిద్ద మండల అధ్యక్షులాలు హాజరైనారు. మున్నూరు కాపు సంఘం కార్యదర్శి శ్రీ జి.బాలయ్య వందన సమర్పణ చేశారు.



రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా గౌరవవందనం స్వీకరిస్తున్న దక్షిణమధ్యరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఆర్.నరసింహన్.

ఆకాశవాణి 28-1-1990 ఆదివారం

హైదరాబాద్ 'ఎ'

ఉ. 5.55 వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తిగీతం
6.10 భక్తిరంజని
7.00 బైబిల్ పఠనం
7.15 విజ్ఞానలహరి
7.30 ఈమానవుపాట
7.35 జాగృతి-గిరిజనసంక్షేమ కార్యక్రమం
7.45 స్తుతిమాల
8.30 జీవనసౌరభం
8.50 కర్నాటకసంగీతం
9.15 సజీవస్వరాలు
9.45 జానపదగేయాలు
11.00 చిత్రసీమ
మ. 12.40 కార్మికులకార్యక్రమం
3.00 నాటిక
సా. 5.30 జానపదగేయాలు
6.30 గ్రామసీమలు
రా. 8.00 స్వతంత్రవాణి
8.15 లయమాధురి
10.00 సాహిత్యకార్యక్రమం
10.30 చిత్రసీమ
11.10 వాతావరణసూచన

హైదరాబాద్ 'బి'

ఉ. 6.30 వందేమాతరం, మంగళధ్వని
7.15 పాశ్చాత్యసంగీతం
8.00 యువవాణి(తెలుగు)
9.30 బచ్చోంకేలియే-ఉర్దూకార్యక్రమాలు
సా. 6.45 డి.వైద్యనాథ్-వేణువాద్యం
7.45 హేమలత,సావిత్రి-కర్ణాటకగాత్రసంగీతం
రా. 8.10 సర్గమ్-హిందీకార్యక్రమాలు
10.30 అం.ప్ర.సార్వత్రిక విశ్వవిద్యాలయంపాఠాలు
11.00 వాతావరణసూచన

పి.యశోదారెడ్డికి 1990 సుశీలానారాయణరెడ్డి సాహితీ అవార్డు

హైదరాబాద్, జనవరి 27:

సాహిత్య సాంస్కృతిక సంస్థ "రసమయి" ప్రతియేటా ఉత్తమరచయితకి ఇచ్చే "సుశీలా నారాయణరెడ్డి సాహితీ అవార్డు"కై ఈ యేడు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రముఖ సాహిత్యవేత్త డా.పి. యశోదారెడ్డిని ఎన్నుకున్నట్లు తెలియచేశారు.

1990వ సంవత్సరానికి 4వేల రూపాయల అవార్డు మొత్తం, పట్టువస్త్రాలు, శాలువ, సన్మానపత్రం, జ్ఞాపికలతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా బహూకరించే ఈ అవార్డు నిర్ణయాన్ని వయస్సు, విద్వత్తు ప్రాతిపదికగా ఉత్తమ రచయితలను న్యాయనిర్ణేతలు శ్రీ దేవులపల్లి రామానుజారావు, డా.కొత్తపల్లి వీరభద్రరావు, శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవి ఎంపికచేశారు. హైదరాబాద్‌లో జనవరి 27వ జరిగే ఈ అవార్డు ప్రధానోత్సవ సభకు కేంద్ర సమాచార ప్రసారాలశాఖామాత్యులు శ్రీ పర్వతనేని ఉపేంద్ర ముఖ్యఅతిథిగా అవార్డు ప్రదాతగా పాల్గొంటారు. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.రామానుజులునాయుడు సభాధ్యక్షులుగా పాల్గొంటారు. ఈ కార్యక్రమం అశోకాఫ్యాన్స్ సౌజన్యంతో ఏర్పాటుచేస్తున్నట్లు సంస్థ స్థాపక కార్యదర్శి శ్రీ ఎం.కె.రాము ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

దక్షిణ మధ్య రైల్వే

8-12-1989 నాడు నెక్కొండ రైల్వే స్టేషన్ సమీపంలో రైలునం.605 చార్మినార్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన ప్రమాదంలో నష్టపరిహారం క్లెయిమ్‌కు ప్రాధాన్యత.

పైన చెప్పిన ప్రమాదం ఫలితంగా వ్యక్తిగతంగా గాయపడినందుకుగాని, లేదా మరియు ప్రయాణీకునితో వెంటనున్న జంతువులు లేదా వస్తువులు పోయినందుకు నష్టపరిహారం నిమిత్తం భారతీయరైల్వేల చట్టం 1890లోని సెక్షన్ 82-C రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్, సికింద్రాబాద్ బెంచ్‌వారికి రిజిస్టర్డు పోస్టుద్వారాగాని, వ్యక్తిగతంగాగాని, లేదా అధికారం యివ్వబడిన లీగల్ రిప్రజెంటేటివ్ ద్వారాగాని క్లెయిమ్ చేయవచ్చును. యీ క్లెయిమ్‌లను అడిషనల్ రిజిస్ట్రార్, రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్, సికింద్రాబాద్ బెంచ్ IRISET మెయిన్ గేటు ఎదుట, రైల్వే ఆఫీసర్స్‌కాలనీ, సౌత్‌లాలాగూడా, సికింద్రాబాద్-500017 వారి చిరునామాకు 7-12-1990 నాడు లేదా అంతకుముందుగా పంపవలెను.

రైల్వే క్లెయిమ్స్ ట్రిబ్యునల్ ప్రోసీజర్ రూల్సు 1989 యొక్క ఫారం-11 నందు దరఖాస్తులు వుండవలెను. మంచి నాణ్యతగల కాగితం మీద ఒకప్రక్క టైపు డబుల్ స్పేస్‌లో చక్కగా టైపు చేయవలెను.

దరఖాస్తులను ట్రిప్లికేటులో సరిగా సంతకం చేసిపంపవలెను.

గమనిక:- ఖాళీ దరఖాస్తుఫారములను యీ క్రింది సంతకందారుని నుండి స్వయంగాగాని, లేదా పోస్టుద్వారాగాని పొందవచ్చును.

చీఫ్‌క్లెయిమ్స్ ఆఫీసర్,
దక్షిణ మధ్య రైల్వే,
సికింద్రాబాద్ - 500371

PUB 687/89-90

Andhra Pradesh State Electricity Board

(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్)

న్యూపాల్వంచ-507115, ఖమ్మం

నోటిఫికేషన్

కొత్తగూడెం థర్మల్ పవర్‌స్టేషన్ పాల్వంచనందు ప్లాంట్‌అసిస్టెంట్ పనిచేస్తున్న శ్రీ ఎన్.మల్లయ్య 1-7-86 నుండి యివ్వబడి వరకు అనధికారికంగా విధులకు గైరుహాజరగు చున్నారు. అతడు అనుమతిపొందడంగాని, లేదా ఏదైన సెలవు దరఖాస్తు అందజేయడంగాని యింతవరకు చేయలేదు. అతని అనధికార గైరుహాజరునకు తగిన విధంగా క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసికొనరాదో కారణాలు చూపవలసిందిగా మెమోనం.SE/0&M/KTPS/B/ADB/CS/D.No.784/89 తేదీ 8-5-89 ద్వారా సదరు వ్యక్తి నుండి సంజాయిషీ కోరడమైనది. సదరు మెమోను చీఫ్‌కెమిస్ట్, కె.టి.పి.ఎస్., పాల్వంచవారి ద్వారా పంపగా సదరువ్యక్తి ఎక్కడవున్నది తెలియలేదని, ఆచూకీ తెలియలేదని తెలియజేస్తు ఈ కార్యాలయానికి వాపసుచేసివారు 1-7-1986 నుండి విధులకుహాజరు కాకపోయినందుకు కారణాలను తెలియజేస్తూ సంజాయిషీని యివ్వవలసిందిగా ప్లాంట్‌అసిస్టెంట్ శ్రీ ఎన్.మల్లయ్యను ఆదేశిస్తూ 28- 10-1989 నాటి ఈనాడు దినపత్రికలో ఒక షోకాజ్ నోటీసు ప్రచురించబడింది. ఆయన గైరుహాజరు కాలం యిప్పుడు 3 యేండ్లకు (మూడు)పైగా వుంది.

పైనచెప్పిన ప్రకటనకు ప్లాంటుఅసిస్టెంట్ శ్రీ ఎన్.మల్లయ్య భార్యయైన శ్రీమతి ఎల్లాబాయి ప్రతిస్పందిస్తూ శ్రీ మల్లయ్య మానసికరుగ్మతకులోనై 1988 వివరివరకు కె.టి.పి.ఎస్. ఆసుపత్రిలో చికిత్సచేయించుకొన్నారనియూ, ఆయన వెళ్లిపోయి యింటికి యింతవరకు తిరిగిరాలేదనియు, ఆయన ఆచూకీ తెలియరాలేదనియు, తెలియజేసినారు., అందువల్ల చీఫ్ ఇంజనీరు కె.టి.పి.ఎస్., ఏ.పి.ఎస్.ఇ.బోర్డు వారు యీ కేసువిషయంలో ఏ.పి.ఎస్.ఇ.బోర్డు సర్వీసు నిబంధన